WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఏప్రిల్ 3, 2025 | సంపుటి - 21 | సంచిక 196 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

## ముగిసిన పదో తరగతి పరీక్షలు

విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.



2

### మరో 15 రోజుల్లో ఎస్ఎల్‌బీసీ

## సహాయక చర్యలు పూర్తి

- మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం
- రెండున్నర ఏళ్లలో ఈ కాలువ ద్వారా రైతులకు సాగునీరు
- రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వివరాలు 2లో..



## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

- రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన

**గజ్వేల్, (నినాదం):** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు.ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు– చూసుకోవాలని నేతలకు సూచించారు. ▸▸తరువాయి 2లో

## సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక

### సబ్బండ వర్గాల సమానత్వానికి పాటుపడిన పాపన్న : కేటీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని అప్పటి కేసీ ఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు.

▸▸తరువాయి 2లో






2లో..

# ఆగని రగడ

### ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

### విద్యార్థులను చితకబాదిన పోలీసులు

**హైదరాబాద్, (నినాదం):** హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు.

రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.




## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

### నేటికి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.

### అడవుల్లో వణ్య ప్రాణాల ఘోష వినపడటం లేదా..?

- హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు
- రేవంత్‌ను జైలులో పెడితే కానీ రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



## తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

- భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది
- రేవంత్‌కు పాలన చేతకావడం లేదు : ఎమెల్సీ కవిత

### రియల్ ఎస్టేట్ కోసమే

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు
- భూములను కాపాడాలన్న ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్
- ఢిల్లీ పెద్దలకు కప్పం కోసమే : ఎర్రోళ్ల శ్రీనివాస్

రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం సెంట్రల్ యూనివర్సిటీని రేవంత్ విధ్వంసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీఆర్ఎస్వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు ఎమ్మెల్సీ కలిశారు.



### లోక్‌సభలో వక్ఫ్ చట్ట

# సవరణ బిల్లు

### చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు



- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

2

**న్యూఢిల్లీ, (నినాదం):** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం

### తెలంగాణలో ఎల్ఆర్ఎస్

## గడువు పెంపు

### ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఆదేశాలు




**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. ▸▸తరువాయి 2లో

### ఆంధ్రలో తొలి

## బర్డ్‌ఫ్లూ మరణం

### వ్యాధి సోకి చిన్నారి మృతి




4లో..

### శాంతి చర్చలకు

# మేం సిద్ధమే

- బేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించాలి
- కగార్ పేరుతో హత్యాకాండను నిలిపివేయాలి
- సానుకూలంగా స్పందిస్తే కాల్పులు విరమిస్తాం
- మావోయిస్టు పార్టీ అధికారి ప్రతినిధి అభయ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మధ్య భారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపా లని, భారత ప్రభుత్వం– సీపీఐ (మావోయిస్టు) బేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలనే అంశంపై మార్చి 24న హైదరాబాద్‌లో శాంతి చర్చల కమిటీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంపై మావోయిస్టు పార్టీ స్పందించింది. తమపార్టీ శాంతి చర్చలకు సిద్ధమేనంటూ ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖను విడుదల చేశారు. నేటి స్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును, అది శాంతి కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామని, శాంతి చర్చల పట్ల తమ పార్టీ వైఖరిని తెలియజేస్తున్నట్లు లేఖలో ప్రకటించారు. 2024 జనవరిలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్ర ప్రభుత్వం, విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'కగార్' పేరుతో విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాల ప్రజలపై ప్రతిఘాతక యుద్ధాన్ని ప్రారంభించాయని, ఆ సమయంలో ప్రజలను మోసం చేయడానికి ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి విజయ్ శర్మ 'మా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపడానికి సిద్ధమే. మావోయిస్టులు చర్చలకు రావాలని పదే పదే ప్రకటనలు చేశారన్నారు.

వివరాలు 4లో..

### ముగ్గురు పిల్లల మృతి కేసులో

## వీడిన మిస్టరీ

### అమీన్‌పూర్ కేసును ఛేదించిన పోలీసులు

- వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర
- పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త
- విచారణలో విస్తుపోయే నిజాలు



**హైదరాబాద్, (నినాదం):** వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. ▸▸తరువాయి 2లో

## ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం




- అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం
- కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్

**ఒంగోలు, (నినాదం):** ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తు కొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు..

వివరాలు 5లో..

## ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

- కూతరు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స
- నిందితుడిని గంటల్లోనే పట్టుకున్న పోలీసులు
- ఘటనపై సిఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి

**విశాఖపట్టణం, (నినాదం):** మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయం కృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే





### మరో 15 రోజుల్లో ఎస్ఎల్‌బీసీ
# సహాయక చర్యలు పూర్తి

**శ్రీశైలం, (నినాదం):**
శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బిసి) టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించి మరో 10 -15 రోజులలో సహాయక చర్యలు పూర్తవుతాయని, నల్గొండ -ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు, ఎస్ .ఎల్. బి. సి టన్నెల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించిన అనంతరం శ్రీశైలంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని , మరో 105 -110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాయి, బంకమన్ను కారణంగా అడ్డంకి ఏర్పడింది గడచిన 40 రోజులుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్ లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము, ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశాం. కలెక్టర్, ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, విపత్తు నిర్వహణాధికారి, ఎస్పీ తదితరులు అన్ని వేళలా అందుబాటులో ఉండేలా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సంఘటనలో ఇంతవరకు ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో టన్నెల తవ్వకం సందర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపడతాం. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆలోచనలతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఇందిరమ్మ పభుత్వ హాయాంలోనే సాగునీటిని అందిస్తాం ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నారు, ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోంది. ఏదిఏమైనా ఈ సంఘటనలో ప్రాణ నష్టం జరగడం దురదృష్టకరమని మంత్రి పొంగులేటి విచారం వ్యక్తం చేశారు. ఇలా ఉండగా పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి సతీ సమేతంగా శ్రీశైలం భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

# తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండిరగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడిరగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడిరచాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

### ముగ్గురు పిల్లల మృతి
# కేసులో వీడిన మిస్టరీ

వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిరదని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడిరది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడిరది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.




# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడిరచారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించేవారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది.

ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండ డం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడా దిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దోవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రి త్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

# ఆగని రగడ

**సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ**

ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యా ర్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొ న్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?**

ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

**తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత**

సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడిరది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయపోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదన్నారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని అన్నారు.

**రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు**

అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని కలిశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. మానవత్వం లేకుండా కర్కషత్వంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-లో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం యూనివర్సిటీ-ని విధ్వంసం చేస్తున్నారన్నారు. భూములను కాపాడుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని.. భారత జాతీయ పక్షి నెమళ్లు కాపాడాలని ఘోషిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే.. వాటిని తాకట్టు-పెట్టి రూ.20వేలకోట్ల అప్పు తెచ్చారని.. శత్రుదేశాలపై యుద్ధం చేసినట్లు- హెచ్‌సీయూపై సీఎం, రాష్ట్ర ప్రభుత్వం దాడి చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ నీచంగా వ్యవహరిస్తున్నారని.. ఒక జింకను చంపితే ఐదేళ్ల శిక్ష సల్మాన్ ఖాన్‌కు పడితే.. వందల నెమళ్లు.. జింకలను చంపుతున్న రేవంత్‌రెడ్డికి ఎన్నేళ్ల శిక్ష పడాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. యూనివర్సిటీ- విధ్వంసంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బతకొద్దా? అంటూ నిలదీశారు. ఇదిలావుంటే ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకు.. గల్లీలో భూములను తెగనమ్ముతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగినట్లుగా సెంట్రల్ యూనివర్సిటీలోనూ లాఠీఛార్జ్ జరుగుతుందని మండిపడ్డారు. విద్యార్థులను గదుల్లోకి వెళ్లి లాక్కొచ్చి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ-లో ఒక్క తెలంగాణలే లేరని.. దేశ నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటు-న్నారని.. విద్యార్థులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. భట్టి, శ్రీధర్‌బాబు సెంట్రల్ యూనివర్సిటీ లోనే చదివారని.. సెంట్రల్ యూనివర్సిటీపై భట్టి, శ్రీధర్ బాబుకు ప్రేమ లేదా? అని నిలదీశారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎజెండా లేదని విమర్శించారు. ఢల్లీ బాసుల జేబులు నింపేందుకే గల్లీలో భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం, పీసీసీ, మంత్రి పదవులు, ఎమ్మెల్యే కావాలంటే పేమెంట్ ఇవ్వాల్సిందేనని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇందిరమ్మను అవమానించారని.. తెలంగాణ, ఆంధ్రా ఉద్యమంలో ఇందిరా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ- స్థాపించారని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఇందిరాగాంధీ నాటిన మొక్కను తీసిన కలుపు మొక్కలు మీరు అంటూ ధ్వజమెత్తారు. 400 ఎకరాల భూమిని వేలం వేసే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. దామగుండంలో అడవులను మొత్తం నరికారని.. అంబేద్కర్ యూనివర్సిటీ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం కన్నుపడిరదని.. నాటి చంద్రబాబు.. నేటి రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదన్నారు.




# ముగిసిన పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్: మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

### సర్దార్ సర్వాయి పాపన్న
# ధీరత్వానికి ప్రతీక

జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు. బహుజన పోరాట యోధుడు, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాటుపడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘన నివాళులర్పించారు. పాపన్న గౌడ్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటేలా ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. పాలనలో సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి, వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ ప్రభుత్వం. బహుజనుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మకమైన పథకాలు, కార్యక్రమాలు అమలు చేసి వారి అభ్యున్నతికి పాటుపడిరది. పాపన్న గౌడ్ గొప్ప సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

### ఆ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్య నేతలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్‌రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# హార్ట్ బ్రేకింగ్.. హెచ్‌సీయూ భూముల వివాదంపై
### అనసూయ కామెంట్

హైదరాబాద్: హెచ్‌సీయూ విద్యార్థులకు పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం : వాతావరణశాఖ

హైదరాబాద్: మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరీన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని కొన్ని జిల్లాలలో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్టంగా ఆదిలాబాద్‌లో 41 కనిష్టంగా రామగుండంలో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మంగళవారం తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది.

**IN THE COURT OF THE HON'BLE X CITY CIVIL COURT, HYDERABAD JUNIOR CIVIL JUDGE, AT: HYDERABAD**

O.S. No. 1094 OF 2025

Between:
Umesh Radhakrishna & 2 Others ...Plaintiffs.

AND
1. The Tahsildar, Asifnagar Mandal, Hyderabad.
2. All Concerned ...Defendants.

To:
All Concerned ...Defendant No.2.

Whereas the Plaintiffs has filed Suit Under Section 26 and Order-VII Rule-1 of C.P.C. against you for declaring the Plaintiffs as Legal Heirs of Late Sri G. Radhakrishna, S/o G. Gopalakrishna Naidu. If anybody having any objection are hereby directed to appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court, Hyderabad at Hyderabad either in person or through an Advocate or duly authorized agent in support of defense to show cause on15.04.2025 at 10:30 A.M. as to why reliefs prayed for should not be granted.

Take notice that in case of default, the application will be heard and determined in your absence as per law.

(By Order of the Hon'ble Court)
K. Dayakar,
P. Suresh Kumar,
Advocates Counsel for Plaintiffs
Plot No.C-62, Road No.15,
Green Park Colony,
Saroornagar,
Hyderabad - 500 035
Cell No.98859 20200

**IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE CUM III ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL-MAKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**

O.S.No. 309 OF 2022

Between:
P.Sai Kumar & others ...Plaintiffs
AND
Battula Pulla Reddy ÔDefendant

To
Battula Pulla Reddy S/o B.Sita Rami Reddy, Aged about 52 years, Occ: Business, R/o. MIG 453, Near Sai Baba Temple, KPHB Colony, Kukatpally, Hyderabad. ÔDefendant

Please take Notice that the above said Plaintiffs have filed the Suit for Specific Performance of Agreement of Sale in respect of suit schedule property against you and the said suit is posted on 11-04-2025 for your appearance at 10.30 AM. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
( D. VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A,
Road No.9,
Kranthi Nagar, Kothapet,
Hyderabad
Cell: 99480 97075

# సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని చాటి చెప్పాలి

- గోల్కొండ కోటను జయించిన గొప్ప పోరాటయోధుడు
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, (నినాదం): సర్దార్ సర్వాయిపాపన్న పోరాట స్ఫూర్తిని చాటి చెప్పాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సభ ములుగు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన బీసీ సంక్షేమ శాఖ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు హాజరైన మంత్రి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొగల్ సామ్రాజ్యవాదులను ఔరంగజేబును గడగడలాడించి గోల్కొండ కోటను జయించారని గుర్తు చేశారు. జనగామ జిల్లా ఖిల్లా షాపూర్ గ్రామంలో గౌడ కులంలో ధర్మన్న సర్వమ్మ తల్లిదండ్రులకు జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నసమయంలో మొగల్ సామ్రాజ్యవాదులు తాటి పన్ను కట్టాలని వేధించారని, ఈ సందర్భంలో తాటి చెట్టు ఎక్కితే ఏమి ఫలితం లేదని చక్రవర్తులు ఉద్యమం ప్రకటించారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా గౌడ గీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జేఏసీ గౌడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్, గౌడ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, గౌడ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కెపెల్లి కుమార్ గౌడ్, కూనూర్ అశోక్ గౌడ్, రవీందర్ గౌడ్, బుర్ర చెన్నయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఫారం నం. యు ఆర్ సి-2**

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) చదవబడ్డట్టు, కంపెనీల (అధీకృత నమోదుకు) నిబంధనలు, 2014 యొక్క నిబంధన 4(1) క్రింద జారీచేయబడిన నోటీసు

ఇందువల్ల తెలియజేయడమేమనగా, వైభాత్రి ఎన్క్లేవ్ ఎల్ఎల్పి అనే లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్షిప్, కంపెనీల చట్టం, 2013 యొక్క భాగం-1, అధ్యాయం క్రింద షేర్లతో లిమిటెడ్ కంపెనీగా నమోదు కాబడుటకు, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ (జీసీఆర్ పార్క్, ఒట్టియాగారం, కార్పొరేట్ భవన్ రోడ్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068) వద్ద దరఖాస్తు చేసింది.

ఈ ప్రతిపాదిత కంపెనీ ప్రధాన ఉద్దేశ్యం : బిల్డర్లు, కాంట్రాక్టర్లు మరియు సంబంధిత కార్యకలాపాలలో వ్యాపారం నిర్వహించడం.

డ్రాఫ్ట్ మెమోరాండం అఫ్ అసోసియేషన్ మరియు ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్ వేసిన సమయంలో, కార్యాలయ పనివేళల్లో ప్లాట్ నెం. 15, భవ్యాస్ అల్లూర మెడోస్, కొండాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాదు- 500084 వద్ద పరిశీలించవచ్చు.

ఈ ప్రకటన ప్రచురితమైన తేదీనుండి 21 రోజులలోపు అభ్యంతరాలు ఉంటే, వాటిని రాత పూర్వకంగా పై చిరునామాలోని రిజిస్ట్రార్కు, ఒక నకలు ఎల్ఎల్పికి పంపగలరు.

తేది : 03.04.2025
వైభాత్రి ఎన్క్లేవ్ ఎల్ ఎల్ పి తరపున
సం/-
దామోదర్ రావు గున్నదప్ప
డెసిగ్నేటెడ్ పార్ట్నర్
డిపిఐఎన్: 07027779

# దళిత వాడలు రుణపడి ఉంటాయి

- జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ నరేందర్



మంగపేట, ఏప్రిల్ 02 (నినాదం ) : ఎస్సీ జనాభా ఉన్న ప్రతి గ్రామంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కొరకు కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దళిత వాడల ప్రజలు రుణపడి ఉంటారని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నరేందర్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఈ ప్రాంత ముద్దుబిడ్డ పంచాయితీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి పాటుపడడం హర్షనీయమన్నారు. గత పదేళ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల నిధులను కేటాయించి దళిత వాడల అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క మా గుండెల్లో నిలిచిపోతారని అన్నారు . దళిత వాడల అభివృద్ధి గేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దళిత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు .

# ప్రశ్నించే గొంతులు.. పాలకుల అణచివేత

- సభను విజయవంతం చేయండి
- యాదమ్మ నగర్కు గద్దర్కు ఎనలేని అనుబంధం
- గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్య కిరణ్
- గోడపత్రిక ఆవిష్కరణ



అల్వాల్, ఏప్రిల్ 2( నినాదం న్యూస్) : అల్వాల్ లోని పాలమూరు సంఘం యాదమ్మ నగర్ కు గద్దర్ కు విడదీయరాని బంధం ఉందని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ చెప్పారు. ఏప్రిల్ 6 న ప్రజా యుద్ధనౌక గద్దర్ పై మీద కాల్పులు జరిపిన రోజు అందుకు నిరసనగా సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా ము. ప్రశ్నించే గొంతులో పాలకుల అణచివేత అనే అంశం పైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాలమూరు యాదమ్మ నగర వాసులు అందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. యాదమ్మ నగర్ చౌరస్తాలో గద్దర్ విగ్రహం వద్ద గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ పాలమూరు ప్రాంత వాసులతో గద్దర్ కు గత 40 సంవత్సరాలుగా అనుబంధం ఉందని వారి ఆదుకొని యాదమ్మ నగర్ లో గుడిసెలు వేయించివారికోసం స్కూలు ఏర్పాటు చేయించాలని . వారి సంక్షేమం కోసం అడుగడుగునా వారికి అండగా నిలిచారని గద్దర్ కుటుంబంతో పాలమూరు వాసులకు ఎనలేని అనుబంధం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాలమూరు ప్రజల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చుటకు చలివేంద్రాలు దోహదం

- మెట్కాని గూడలో చలివేంద్రాన్ని ప్రారంభించిన బుచ్చిరెడ్డి





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) : వేసవిలో బాటసారులు వాహనదారుల దాహార్తి తీర్చుటకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని కూడా శ్రీ పోచమ్మ ఆలయం కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్కాని గూడలోని శ్రీ పోచమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చి రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలం నేపథ్యంలో ఆలయం ముందు నుంచి రాకపోకలు సాగించేటువంటి ప్రజలు, భక్తుల యొక్క దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని బుచ్చి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పార్థు,చిన్న అంజి,భాస్కర్ రెడ్డి,సురేందర్ రెడ్డి ,వెంకటేష్,సుబ్బారెడ్డి ,బాపురెడ్డి ,సతీష్ యాదవ్,రాజు యాదవ్ మల్లికార్జునరెడ్డి ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దైవచింతను అలవర్చుకోవాలి



- ప్రముఖ వ్యక్తులు డాక్టర్ దయానంద స్వామి, భాస్కరయోగి.

చేవెళ్ల ఏప్రిల్ 02 (నినాదం న్యూస్): ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని ప్రముఖ వక్తలు డాక్టర్ దయానంద స్వామి, భాస్కరయోగి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో జరుగుతున్న సచ్చిదనంద సాయన్నార్యుల 51వ వార్షికోత్సవం, శ్రీసాందీవ అచల ఋషి పరిపూర్ణ గురుమందిర్ వార్షికోత్సవం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గురుమందిరంలో గురుమందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం రాజయోగి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. భక్తిమార్గంతో ముక్తి లభిస్తుందన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవలన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికతో మాన సిక ప్రశాంతత ప్రాప్తిస్తుందన్నారు. ప్రతిరోజు భగవంతుని స్మరించుకోవలన్నారు. ఈకార్యక్రమంలో వివేకానంద యాదం రమణ, సచ్చిదానంద వెంకట్ రెడ్డి,పూర్ణానంద రాగాల నాగేశ్వరరావు, దయానంద వటపత్ర శాయి, సమరసనంద తిరుపతయ్య, బండి చక్రపాణి, మొండివాగు చెన్నయ్య, బండారు రాజేంద్ర ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, నిర్వాహకులు శంకర్ గురు ప్రసాద్, ఆరాధన దేవి, శివకుమార్, శిష బృందం, భక్తులు తదితరులు ఉన్నారు.

**కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ | Syndicate
రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సౌత్, షా అలీ బండా బ్రాంచ్, యాసీన్ బిల్డింగ్, 20-4-199-1, షహాలిబండ, హైదరాబాద్-500003. ఫోన్: 040-23208655/8332940061

Ref: HYD/SB/13031/JK& KL/MAR-2025 Dated: 26/03/2025

**విడిపించుకొను నోటీస్**

దిగువ వారికి, 1. మెస్సర్స్ జె కె ఫార్మా ప్రొప్రైటర్ కోలా ప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లు, ఇం.నం. 9 7 35, మారితి నగర్ కాలనీ, సంతోష్ నగర్ చంపాపేట్, హైదరాబాద్-500059. (ఓడి ఖాతాకు రుణగ్రహీత) 2. శ్రీ కోలా ప్రసాద్ తండ్రి కోలా వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నం. 402, జి ఆర్ ఆర్ గ్రాండియర్ అపార్ట్మెంట్, వెంకటేశ్వర కాలనీ, హస్తినాపురం, హైదరాబాద్-500070. (ఓడి ఖాతాకు రుణగ్రహీత) 3. కోలా విజయ లక్ష్మి భర్త కోలా ప్రసాద్, ఫ్లాట్ నం. 402, జి ఆర్ ఆర్ గ్రాండియర్ అపార్ట్మెంట్, వెంకటేశ్వర కాలనీ, హస్తినాపురం, హైదరాబాద్-500070. (హౌసింగ్ లోన్ ఖాతాకు రుణగ్రహీత & ఓడి ఖాతాకు హామీదారు) 4. కోలా దేవి రేవంత్ తండ్రి కోలా ప్రసాద్, ఫ్లాట్ నం. 402, జి ఆర్ ఆర్ గ్రాండియర్ అపార్ట్మెంట్, వెంకటేశ్వర కాలనీ, హస్తినాపురం, హైదరాబాద్-500070. (హౌసింగ్ లోన్ ఖాతాకు రుణగ్రహీత & ఓడి ఖాతాకు హామీదారు).

డియర్ సర్/మేడమ్

విషయం: SARFAESI యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన. తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ హై కోర్టు, జ్యూడికేచర్, హైదరాబాద్ వద్ద పెండింగ్లో గల ప్రతిపాదనను సమ్మతించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణ తేదికి ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

కెనరా బ్యాంక్, షా అలీ బండ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి 1. తేది: 29.04.2024తో జారీ చేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం ఓడి/ఓసిసి ఖాతా (ఖాతా- 125001905128) మొత్తం రూ.25,14,575.78/-(రూపాయలు ఇరవై ఐదు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఐదు మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు పూర్తిగా విడిపించుకునేంత వరకు 29.04.2024 నుండి వడ్డీ మరియు వ్యయాలు, వగైరాతో తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ 2. తేది: 30.10.2024తో జారీ చేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం (హౌసింగ్ లోన్ ఖాతా 160000521503) మొత్తం రూ. 37,43,566.86 (రూపాయలు. ముప్పై ఏడు లక్షల నలభై మూడు వేల ఐదు వందల అరవై ఆరు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) మరియు పూర్తిగా విడిపించుకునేంత వరకు 30.10.2024 నుండి వడ్డీ మరియు వ్యయాలు, వగైరాతో తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.

కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి 1) ఓడి/ఓసిసి ఖాతా (ఖాతా- 125001905128) కొరకు తేది: 26-07-2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు ఆంధ్ర జ్యోతి (తెలుగు) & ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 02.08.2024న ప్రచురించినారు, 2) హౌసింగ్ లోన్ ఖాతా 160000521503 కొరకు తేది: 01.01.2025 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు తెలుగు ప్రభ (తెలుగు) & ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 07.01.2025న ప్రచురించినారు.

కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం తేది నాటికి బకాయి ఓడి/ఓసిసి ఖాతా 125001905128 మొత్తం రూ. 26,71,157.78 (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై ఒక వేల నూట యాభై ఏడు మరియు పైసలు డెబ్బై ఎనిమిది మాత్రమే) మరియు హౌసింగ్ లోన్ ఖాతా 160000521503 మొత్తం రూ.38,59,822.86 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై రెండు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) + తేది: 24-03-2025 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.

ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

SARFAESI యాక్ట్లోని 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.

సెక్యూరిటీ వివరాలు: ఎల్బి నగర్ వద్ద రిజిస్ట్రేషన్ సబ్ రిజిస్ట్రార్, రంగారెడ్డి జిల్లా, ఎల్బి నగర్ సర్కిల్ క్రింద గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సరూర్నగర్ రెవెన్యూ మండలం, కర్మన్ఘాట్ గ్రామం వద్ద ఉన్న బ్లాక్ నెం.3, వార్డు నెం. 8లోని సర్వే నెం.లు 60/ఎల్, 60/ఎం, 60/ఆర్ మరియు 60/క్యూ లలోని ప్లాట్ నెం.లు 87, 88, 94 మరియు 95 లలోని "జిఆర్ఆర్ గ్రాండియర్"గా పిలువబడే నివాస భవనములోని 50 చ.గ.లు లేదా దానికి సమానమైన 41.80 చ.మీ.లు (1016.66 చ.గ.లలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1240 చ.అ.ల (కామన్ ఏరియాలు మరియు డ్రా సిస్టమ్ ప్రకారం స్టిల్ట్ ఫ్లోర్/సెల్లార్ ఫ్లోర్లో 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్తో సహా) ప్లింత్ ఏరియా కలిగిన 4వ అంతస్తులోని పూర్తి అయిన ఫ్లాట్ నెం. 402 యావదాస్తి. సరిహద్దులు:- ఫ్లాట్ నంబర్ 402 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: మెట్లు మరియు కారిడార్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. మొత్తం భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.లు 89 మరియు 93, పశ్చిమం: ప్లాట్ నెం.లు 86 మరియు 96.

సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.

తేది: 26-03-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**केनरा बैंक కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ | Syndicate
బొల్లారం బ్రాంచ్ (డిపిసిడి 13025) నెం. 299, చింతల్ బజార్, బొల్లారం, హైదరాబాద్-500 010 ఇమెయిల్: cb13025@canarabank.com ఫోన్: 040-2786 2538, 94409 05021

**అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002) నిబంధనలు 6(2) కింద చరాస్తుల వేలం అమ్మకపు నోటీసు.

1. మెస్సర్స్ బెకన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, మోడల్ హౌస్, పంజాగుట్ట, హైదరాబాద్ -500082. 2. శ్రీ ప్రశాంత్ కుమార్ పురం, ఫ్లాట్ నెం. ఎ జి01, స్టోన్ వ్యాలీ ఖైరతాబాద్, హైదరాబాద్-500034.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన చరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖా పెట్టగా వాటిని కెనరా బ్యాంక్ యొక్క బొల్లారం బ్రాంచ్ ద్వారా స్వాధీనము చేసుకొని అనంతరం బకాయిల వసూలు కొరకు కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, హైదరాబాద్ వారికి బకాయి ఉన్న మొత్తం మెస్సర్స్ బెకన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, మోడల్ హౌస్, పంజాగుట్ట, హైదరాబాద్ -500082 మరియు శ్రీ ప్రశాంత్ కుమార్ పురం, ఫ్లాట్ నెం. ఎ జి01, స్టోన్ వ్యాలీ ఖైరతాబాద్, హైదరాబాద్-500034 వారి నుండి బకాయి మొత్తం తేది: 27.03.2025 నాటికి రూ. 18,80,804.96 (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై వేల ఎనిమిది వందల నాలుగు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) + లెక్కించని వడ్డీ మరియు దానిపై బ్యాంక్ చార్జీలతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా వుందో ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే ప్రాతిపదికన తేది: 03.05.2025న అమ్మబడును.

| క్ర.సం. | వివరములు | Qty | రిజర్వు ధర (రూ.లలో) | బయానా మొత్తం |
|---|---|---|---|---|
| 1 | TATA HARRIER XZA+ 2.0L, MAKE: 08/2022<br>Date of Registration: 09.12.2022, Regn. No: TS09 FY2435<br>Chassis No. MAT631585NWH66515<br>ENGINE No: 46343841-4201770Type of body : Hatchback. | 1 | Rs .15,10,000/- | Rs.1,51,000/- |

బయానాను 02.05.2025న సాయంత్రం 4:00 గంటలకు లేదా అంతకు ముందు జమ చేయాలి.
* బ్యాంకుకు తెలిసినంతవరకు తాకట్టురుణభారములు: లేవు.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం "బొల్లారం" బ్రాంచ్ మేనేజర్ శ్రీ. బనాల రాజేష్, కెనరా బ్యాంక్, మొబైల్ నంబర్: 94409 05021 ని సంప్రదించగలరు.

ఇతర నిబంధనలు మరియు షరతులు: (ఎ) వాహనం/యంత్రాలను అధీకృత అధికారి వద్ద ముందస్తు అనుమతితో 30-04-2025న ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. (బి) వాహనం/యంత్రాలను రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముతారు మరియు వేలం ప్రక్రియలో పాల్గొనే బిడ్డర్లు తమ ఆఫర్ను మరింత మెరుగుపరచుకోవచ్చును. (సి) రిజర్వ్ ధరలో 10% బయానా మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, హైదరాబాద్ పేరున జమ చేయాలి లేదా RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, హైదరాబాద్ ఖాతా నంబర్ 209272434 IFSC కోడ్ CNRB0013025 క్రెడిట్ ఆఫ్ అకౌంట్కు 02-05-2025న సా.4.00 గం.లకు లేదా అంతకు ముందు జమ చేయాలి. (డి) బయానా మొత్తాన్ని చెల్లించిన తర్వాత, కాగోరు బిడ్డర్లు ఈ క్రింది పత్రాలు/వివరాల కాపీని 02-05-2025న సాయంత్రం 4.00 గంటలకు లేదా అంతకు ముందు, హైదరాబాద్లోని బొల్లారంలోని కెనరా బ్యాంక్ బ్రాంచ్కు స్వయంగా లేదా ఇమెయిల్ ద్వారా దాఖలు చేయవలెను. (1) బయానా మొత్తానికి డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్. యుటిఆర్ నంబర్తో RTGS/NEFT అక్నాలెడ్జ్మెంట్ రసీదు ద్వారా చెల్లిస్తే (2) పాన్ కార్డ్, ఐడి ప్రూఫ్ మరియు చిరునామా రుజువు యొక్క ఫోటోకాపీలు. అయితే, విజయవంతమైన బిడ్డర్ మిగిలిన మొత్తాన్ని చెల్లించే సమయంలో ఈ పత్రాలను అసలు రూపంలో బ్యాంకుకు సమర్పించాలి (3) బిడ్డర్ల పేరు. సంప్రదింపు నంబర్. చిరునామా మరియు ఇ-మెయిల్ ఐడి. (4) బయానా యొక్క ఆన్లైన్ వాపసు కోసం బిడ్డర్ యొక్క ఖాతా వివరాలు. (5) విజయవంతం కాని బిడ్డర్ జమ చేసిన బయానా వారికి తిరిగి చెల్లించబడుతుంది. బయానాకి ఎటువంటి వడ్డీ ఉండదు. (ఎఫ్) పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను రూ. 10,000/- గుణాంకాలలో మెరుగుపరచుకోవచ్చును. "ఆఫ్లైన్" వేలం ముగింపున అత్యధిక బిడ్ (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) దాఖలు చేసిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్గా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ధృవీకరించిన తర్వాత, విజయవంతమైన బిడ్డర్ పేరున అమ్మకం నిర్ధారించబడుతుంది. (జి) విజయవంతమైన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్గా అతన్ని/ఆమెను ప్రకటించిన వెంటనే అమ్మకపు ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన బయానాతో సహా) చెల్లించాలి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 7 రోజులలోపు మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరను చెల్లించడంలో విఫలమైతే, అతను చేసిన డిపాజిట్ను అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా జప్తు చేస్తారు మరియు ఆస్తిని వెంటనే మళ్ళీ అమ్మకానికి ఉంచుతారు. (హెచ్) రూ.50 (రూపాయలు యాభై) లక్షలు మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు ఆదాయానికి, అమ్మకపు మొత్తంలో 1% రేటు వంతున టిడిఎస్ చెల్లించబడుతుంది, దీనిని విజయవంతమైన కొనుగోలుదారు విడిగా చెల్లించాలి. (ఐ) వర్తించే అన్ని రకాల రవాణా ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ/జిఎస్టి, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైన వాటిని విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి. (జె) ఎటువంటి కారణం తెలుపకుండానే వేలం వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి అధీకృత అధికారికి హక్కు ఉంది. (కె) వేలం సమయంలో బ్రాంచ్/వేదిక వద్ద హాజరైన బిడ్డర్లను మాత్రమే పరిగణిస్తారు, మిగిలిన బిడ్డర్లు ఆఫ్లైన్ వేలం కాబట్టి బిడ్లను రద్దు చేసి తిరిగి పంపుతారు. (ఎల్) మరిన్ని వివరాల కోసం బొల్లారం బ్రాంచ్లోని కెనరా బ్యాంక్లోని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ బి. రాజేష్ను సంప్రదించగలరు (మొబైల్ నంబర్: 9440905021,) ఇ-మెయిల్ ఐడి cb13025@canarabank.com.

తేదీ: 27-03-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్**
CAPITAL INDIA Home Loan
CIN NO. U65990DL2017PLC322041
నమోదిత చిరునామా 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, జిల్లా కేంద్రం, రాజేంద్ర ప్లేస్, న్యూ ఢిల్లీ - 110 001

**స్వాధీనతా ప్రకటన**
(అనుబంధం-IV) (రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్, (CIN NO.U65990DL2017PLC322041)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **23.01.2025తో** జారీచేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం **రుణగ్రహీతలు: బైరపోగు గోవింద్ తండ్రి బైరపోగు చంద్రయ్య మరియు బైరపోగు రాణి భర్త బైరపోగు గోవింద్, రుణఖాతా నెం. HLNHFLHYD0018538** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 23.01.2025 నాటికి రూ. 27,92,922/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల తొంభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై రెండు మాత్రమే)** మరియు **తేది: 24.01.2025** నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు చార్జీలు, రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం లెక్కించిన/ లెక్కించవలసిన వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు రుణబకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002లోని సదరు రూల్స్లో రూల్ 8తో చదవబడు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఈ క్రింద తెలియజేసిన ఆస్తిని ఈ దిగువ సంతకముదారు **02.04.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది: 23.01.2025 నాటికి రూ. 27,92,922/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల తొంభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై రెండు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు చార్జీల క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**

హైదరాబాద్-500054, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (కొత్తది) జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి (పాతది) రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మేడ్చల్, కుత్బుల్లాపూర్ మండలం & మున్సిపాలిటీ, కుత్బుల్లాపూర్ గ్రామం వద్ద బ్లాక్ నెం. 8 క్రింద కవర్చేస్తూ, సర్వే నెం. 78లో పద్మానగర్ ఫేజ్-2లోని ప్లాట్ నెం. 60లో ఇ.నెం. 8-238/6తో గల నివాస గృహము యావదాస్తి. వీటితో పాటు అన్ని హక్కులు (కామన్ ఏరియాలు, సదుపాయములు, వసతులు, అభివృద్ధి హక్కులు మొ॥గు॥ వాటితో కలుపుకొని స్వాధీనం మరియు వినియోగించుకొను హక్కులకు పరిమితి లేకుండా కలుపుకొని) (వర్తించునట్లు) మరియు అన్ని ఫిక్సర్లు, ఫిట్టింగులు, ఫర్నీచర్ మరియు అటాచ్చేసిన వాటితో కలుపుకొని. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 60/భాగము, **పడమర:** ప్లాట్ నెం. 58 & 59, **ఉత్తరం:** 15' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 60/భాగము.

**తేది: 02.04.2025** — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్

**కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ | Syndicate
రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సౌత్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్. ఫోన్: 040-23208655/8332940061

Ref: HYD/KS/13052/MAR-2025 Date: 26-03-2025

**విడిపించుకొను నోటీస్**

దిగువ వారికి, శ్రీమతి కొండూరి సత్య భర్త కొండూరి రాజశేఖర్, ఇం.నెం.35-80/27, సప్తగిరి కాలనీ, నేరేడ్మెట్ క్రాస్ రోడ్, మల్కాజ్గిరి, హైదరాబాద్-500094. శ్రీ. కె ఉపేందర్కుమార్ రెడ్డి ప్లాట్ నెం.3, ఇం.నెం.38-29-60-2, టెలికాం కాలనీ, సైనిక్పురి, సికింద్రాబాద్-500094

డియర్ సర్/మేడమ్

విషయం: SARFAESI యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన. తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ హై కోర్టు, జ్యూడికేచర్, హైదరాబాద్ వద్ద పెండింగ్లో గల ప్రతిపాదనను సమ్మతించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణ తేదికి ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 10-01-2025తో కెనరా బ్యాంక్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం రూ. 26,48,302.86 (రూపాయలు ఇరవై ఆరు లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల రెండు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) మరియు పూర్తిగా విడిపించుకునేంత వరకు 10-01-2025 నుండి వడ్డీ మరియు వ్యయాలు, వగైరాతో తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.

కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 20-03-2025 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు మన తెలంగాణ (తెలుగు) & ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 25-03-2025న ప్రచురించినారు.

కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం తేది నాటికి బకాయి మొత్తం రూ. 26,10,472.20 (రూపాయలు ఇరవై ఆరు లక్షల పదివేల నాలుగు వందల డెబ్బై రెండు మరియు పైసలు ఇరవై మాత్రమే) + తేది: 26-03-2025 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.

ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

SARFAESI యాక్ట్లోని 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.

ఆస్తి వివరాలు: స్టిల్ట్ + 5 అప్పర్ అంతస్తులు కలిగి ఉండి టి.ఎస్., మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ & కాప్రా మండలం పరిధిలోని కాప్రా "మైత్రి ఎన్క్లేవ్" వద్ద ఉన్న బ్లాక్ నెం. 03 క్రింద కవర్ చేయబడి ఉండి సర్వే నెం.లు 633 (భాగము), 635 మరియు 638 లలోని ప్లాట్ నెం.207 మరియు 208 (భాగము) పై నిర్మించబడిన మొత్తం 894.00 చ.గ.లు లేదా 747.38 చ.మీ.ల విస్తీర్ణములోని 37.51 చ.మీ.లకు సమానమైన లేదా 44.88 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "మైత్రి మందారం"గా పిలువబడే బహుళ అంతస్తు గల నివాస కాంప్లెక్స్లోని స్టిల్ట్ లో ఏర్పాటు చేయబడిన 100.00 చ.అ.ల ఒక కార్ పార్కింగ్ స్పేస్ మరియు కామన్ ఏరియాతో కలుపుకొని 1115.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో 2వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: 40'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.208 భాగం, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.206 & 209. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ & మెట్లు, దక్షిణం: ప్లాట్ నం.208 భాగం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం.

సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.

తేది: 26-03-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# అసోసియేట్ డీన్గా బాధ్యత చేపట్టిన డా.గోవర్ధన్కు ఘన సన్మానం




మహేశ్వరం, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) : రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గా డాక్టర్ ఎం. గోవర్ధన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం నాన్ టీచింగ్ సిబ్బంది అభిమానులు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఎస్. జయరాం, రవీందర్ రెడ్డి, రాజు, పరమేష్, నజీర్, రమేష్, యాదగిరి, రమేష్, యాదగిరి, చాత్రునాయక్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాన్ టీచింగ్ సిబ్బంది లకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దలు అభిమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం : ఎస్ఎం గౌసన్



కొడంగల్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని, పేదల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం. గౌసన్ అన్నారు. రేషన్ ద్వారా పేదలకు బియ్యం పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా బుధవారం రోజున విలేకరులతో మాట్లాడిన ఆయన ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు కుటుంబంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కృషితో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. వందల కోట్ల నిధులతో ఇప్పటికే కొడంగల్ మున్సిపాలిటీలో మరియు కొడంగల్ మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.



# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

సంపాదకీయం

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహు నాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుం టారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచు లాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించు కోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికె క్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్‌కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడిరచిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్ర

## క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు


**హైదరాబాద్, (నినాదం):**




వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పు లు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్మందు పరిస్థితి ఎలా గుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీ డు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూల ర్లు, ఎసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమం గా ఉష్ణోగ్రతల పెరుగుదల కనిపిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# ఔదార్యంలో రతన్ టాటా టాప్


## ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం - వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ



**న్యూ ఢిల్లీ, (నినాదం):**

భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడిరచారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు–, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మోహ్లీ మిస్త్రీకి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.

# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ



ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపాన్నే అనుష్ఠించండి' అని సమర్థ రామదాసు వంటి మహనీ యులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖ రాలపై ఎగురవేసి, హిందూ త్వంలో అమృతాన్ని నింపి ప్రాణప్ర తిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహోన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మా ర్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది. 1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాతయైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు డయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహరచన చేశాడు. శివాజీ జాగీరులో రాంర్ఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్య నున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది. దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నా డు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాపా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియాబాయి– తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది. పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహరాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకున్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోండ్వానా కొంకణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటలను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్టించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం దర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు.

తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపోయిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదుల ను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్పై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**


# శాంతి చర్చలకు మేం సిద్ధమే

ఆ సందర్భంగా తమ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ రెండు సార్లు శాంతి చర్చలకు సిద్ధమేనని ప్రకటించినట్లు పేర్కొన్నారు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం, 'కగార్' పేరుతో ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని, బస్తర్ ప్రాంతంలో మోహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సాయుధ బలగాలను బ్యారక్ లకే పరిమితం చేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదన చేసినట్లు ఆయన వివరించారు. ఈ ప్రతిపాదన పట్ల స్పందించకుండా, జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 నెలలుగా విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాలన్నింటా, ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ లో ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ యుద్ధంలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 400కు పైబడిన సంఖ్యలో మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి చెందిన వివిధ స్థాయిల కమాండర్లను, సభ్యులను, సాధారణ ఆదివాసీ ప్రజానీకాన్ని హత్య చేసినట్లు, ఇందులో 1/3 సంఖ్యలో సాధారణ ఆదివాసీ ప్రజలు హత్య చేయబడ్డారని ఆయన తెలిపారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు వేలాది మందిని అరెస్టులు చేసి అక్రమ కేసులు మోపి జైళ్ల పాలు చేశారని ఆయన వెల్లడించారు.పథకం ప్రకారమే హత్యలుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారమే సాధారణ ప్రజానీకాన్ని హత్య చేస్తున్నాయని, చుట్టుముట్టి చంపివేసే (కార్డన్ అండ్ కిల్) ఆపరేషన్లలో చిక్కుకుంటున్న మావో పార్టీకి, పీఎల్జీఏకు చెందిన నిరాయుధ సభ్యులను, గాయపడి శత్రు సాయుధ బలగాలకు చిక్కిన సభ్యులను అమానవీయ చిత్రహింసలకు గురిచేసి హత్య చేస్తున్నాయని అన్నారు. మహిళా కామ్రేడ్స్ ను సామూహిక అత్యాచారాలు చేసి హత్య చేస్తున్నాయని, అందుకే ఈ యుద్ధాన్ని నరసంహారం (జీనోసైడ్) అంటున్నామని తెలిపారు. ఈ యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కమాండో బలగాల ముసుగులో భారత సైన్యాన్ని మోహరించిందన్నారు. విప్లవోద్యమ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించకుండానే అంతర్గత భద్రత కోసం సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగ వ్యతిరేకమని, కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి గానీ, ప్రకటించక గానీ స్వంత దేశ ప్రజలపై సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగపు మౌలిక భావనలకే వ్యతిరేకమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడీ, పీడనలను సుస్థిరం చేయడం కోసమే, 'హిందూ రాష్ట్ర ఏర్పాటు కోసమే బీజేపీ పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఇతర రాజకీయ పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయని, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్–బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించ తలపెట్టిన 'వికసిత్ భారత్–హిందూరాష్ట్ర' ఎలా ఉంటుందనేది కగార్ యుద్ధం ద్వారా స్పష్టమవుతోందన్నారు. అది ఆదివాసుల, పేదల రక్తపు మడుగుల పునాదులపై నిర్మాణమవుతోందన్నారు. అది రేపు దేశంలోని రైతాంగపు భూముల్ని, ప్రాకృతిక వనరులను, మార్కెట్ ను, ప్రభుత్వ రంగ సంస్థలను దేశ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుందని, మత మైనారిటీలపై వివక్షతను రాజ్యాంగబద్ధం చేస్తుందన్నారు. సమాఖ్య వ్యవస్థను నాశనం చేసి నియంతృత్వ కేంద్ర ప్రభుత్వాన్ని (ఆటోక్రటిక్ యూనిటరీ స్టేట్ ను) నిర్మిస్తుందని, తూర్పు, మధ్యభారతంలో మావో పార్టీ నాయకత్వంలో ఆదివాసులు, వారితో పాటు తరతరాలుగా నివాసముంటున్న గైరాదివాసీ పేద ప్రజానీకం తమ జల్, జంగల్, జమీన్ పై అధికారం కోసం, స్వయంపాలన (అటానమి) కోసం తమ సంస్కృతి – సాంప్రదాయాల రక్షణ కోసం, తమ మాతృ భాషల రక్షణ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం మొత్తంగా సామ్రాజ్య వాద, దళారీ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థను కూలదోసి సమసమాజ స్థాపన కోసం పోరాడుతుంటే బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రజాపోరాటాలను నిర్మూలించడం కోసం తూర్పు, మధ్యభారతంలో కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడీ, పీడనల నుండి దేశంలోని పీడిత ప్రజల, పీడిత సాంఘిక సముదాయాల, పీడిత జాతుల విముక్తి కోసం మావో పార్టీ పోరాడుతుంటే ఆ పోరాటాలను అణచివేయడానికి పట్టణాల్లో, మైదానాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయుధ పోలీసు బలగాల్ని, ఎన్ఐఏ లాంటి ఇంటలిజెన్స్ ఏజెన్సీలను ఉపయోగించి పోరాడే ప్రజానీకంపై దాడులు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాపక్ష మేధావులపై భీమాకోరేగావ్ కుట్ర కేసును మోపి జైళ్లో బంధించాయని, దేశంలోని సకల పీడిత ప్రజలపై, పీడిత సాంఘిక సముదాయాలపై, పీడిత జాతులపై సామ్రాజ్యవాదులు, దళారీ పెట్టుబడి దార్లు, భూస్వాములు సాగించే దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా మావో పార్టీ పోరాడుతుంటే, ఈ దోపిడీ పాలకవర్గాల దోపిడీ, పీడనలను సుస్థిరం చేయడానికి బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలపై కగార్ పేరుతో యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో ఆదివాసీ యువతి–యువకులను సాయుధ బలగాల్లో భర్తీ చేసుకుని వారిచేతనే ఆదివాసులను హత్యలు చేయిస్తున్నాయన్నారు. ఈ స్థితిలో ప్రజల ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమేనని, అందుకే శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ప్రతిపాదన చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారుజ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ పేరుతో ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలీ), ఒడిశా, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేస్తున్న హత్యాకాండలను, నరసంహారాన్నినిలిపివేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపివేయాలని ప్రతిపాదిస్తున్నట్లు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తే తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తామని ఆయన లేఖలో వెల్లడించారు. అయితే ఈ ప్రతిపాదనల ఆధారంగా శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుక రావాలని శాంతి చర్చల కమిటీని ఆయన ఈ సందర్భంగా లేఖ ద్వారా కోరారు.

# ఆంధ్రలో తొలి బర్డ్‌ఫ్లూ మరణం

**పల్నాడు, (నినాదం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటు–ంబం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు– వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.



# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

- సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్దాలు
- తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు
- స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి
- స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్



**అమరావతి,ఏప్రిల్2(నినాదం న్యూస్):** చంద్ర బాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నా యని, పి–4 అనే కొత్త మోసాన్ని మొదలు పెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్‌సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు... వారికి సంఖ్యాబలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకా రంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు..వైయస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీ–సీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై.. ఎంపీటీ–సీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్ర బాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా? చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీ–సీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీ–డీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటు–ంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.౦ దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు.

### ప్రకాశం జిల్లాను
## గుండెల్లో పెట్టుకుంటాం



**ఒంగోలు,ఏప్రిల్2(నినాదం న్యూస్):** ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు.. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷–లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టు కున్నాను. సిబిజి ఎ÷–లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.. ప్రకాశం జిల్లా ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. అందరూ నా చేతులు గీరారు... కొంత మంది కొరికారు. కనిగిరిలో రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేస్తాం.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# కాకాణి కోసం పోలీసుల వేట

- హైదరాబాద్‌కు ఏపి పోలీసుల రాక
- బంధువులకు నోటీసులు ఇచ్చి తిరుగు పయనం



**అమరావతి,ఏప్రిల్2(నినాదం న్యూస్):** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధ రెడ్డి కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లారు. కాకాణిపై అక్రమ మైనింగ్ కేసుతో పాటు– ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు అయ్యింది. ఇప్పటికే విచారణకు రావాలంటూ కాకాణికి రెండు సార్లు నోటీ–సులు ఇచ్చారు. అయినప్పటికీ విచారణకు మాజీ మంత్రి దుమ్మా కొట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రమమైనింగ్‌కు సంబంధించి రెండు సార్లు కాకాణికి పోలీసులు నోటీ–సులు ఇచ్చారు. నిన్న (మంగళవారం) మాజీ మంత్రి విచారణకు రావాల్సి ఉంది. అయితే నిన్నటి విచారణకు కాకాణి గైర్హాజరయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకున్న ఏపీ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. హైదరాబాద్‌లో కాకాణికి మూడు నివాసాలు ఉన్నాయి. ఎస్ఆర్‌నగర్‌లోని నివాసానికి నెల్లూరు జిల్లా కావలి సీఐతో పాటు మనుబోలు ఎస్ఐ, సిబ్బంది వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు నెల్లూరు పోలీసులు కాకాణిని కలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలుస్తోంది.పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు రాగా.. తప్పించుకుని తిరుగుతున్నట్లు– తెలుస్తోంది. వివిధ రకాలుగా పోలీసులు ఆయన తప్పుదోపట్టిస్తున్నట్లు సమా చారం. దీంతో ఆయన బంధువులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఏ సమయానికి విచారణకు రావాలి అన్న అంశాలను అందులో స్పష్టంగా చెప్పారు. అక్రమైనింగ్ కేసు.. ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ– కేసులో ముందస్తు బెయిల్ కోసం కాకాణి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.పోలీసులకు సహ కరిస్తానని చెబుతూనూ పలుమార్లు విచారణకు కా కాణి దుమ్మా కొట్టారు. ఆయన మొబైల్ సిగ్నల్ ఆధారంగా కాకాణి ఎక్కడున్నారో తెలుసుకుని అక్కడికెళ్లి నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు పోలీసులు. .

# ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

- ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు
- అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా
- మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి,ఏప్రిల్2(నినాదం న్యూస్):** ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు.. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు.. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా..? వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు.. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు.. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు.. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు.. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం.. ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు.. అంతా పారదర్శకంగా జరిగింది.. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది.. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా.. వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు పెడుతున్నారని రోజా మండిపడ్డారు.

## ఏపి అభివృద్ధికి కట్టుబడి ఉన్న బిజెపి

**-ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన సోము వీర్రాజు**



**అమరావతి,ఏప్రిల్2(నినాదం న్యూస్):** టీడీపీ – జనసేన – బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయని, అది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు. అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆయన.. శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు.. సోము వీర్రాజు చేతమండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రమాణం చేయించారు. అలాగే ఇతర ఎమ్మెల్సీలు కూడా ప్రమాణం చేశారు. వీరికి మండలి నిబంధనలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సోము వీర్రాజు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీ ముఖచిత్రాన్ని అభివృద్ధి రూపంలో మార్చాలని సీఎం చంద్రబాబు సంకల్పంతో ఉన్నారని తెలిపారు.. అమరావతిలో రాజధాని అభివృద్ధి చేస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధికి కేంద్ర సహకారం కూడా ఉంటు–దన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లాంటి నగరం నిర్మాణం జరుగుతోంది.. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రకాలుగా సహకరిస్తున్నారని వెల్లడించారు. అన్ని అంశాల్లో ఏపీకి సహాయం అందుతోంది.. స్వర్ణాంధ్ర ఏర్పాటు లక్ష్యంగా కూటమి ముందుకు వెళ్తోందన్నారు.. ఇక, టీడీపీ, జనసేన, బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయి.. రాష్ట్రం అభివృద్ధే అజెండాగా పనిచేస్తున్నామని తెలిపారు.. మరోవైపు సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ అమలు చేస్తున్నారు.. సూపర్ సిక్స్ చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భయపడటం లేదు.. కానీ, సూపర్ సిక్స్ అమలు చూసి ప్రతిపక్షం భయపడుతోందని వ్యాఖ్యానించారు

# విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

- కూతురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స
- నిందితుడని గంటల్లోనే పట్టుకున్న పోలీసులు
- ఘటనపై సిఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి



**విశాఖపట్టణం,ఏప్రిల్2(నినాదం న్యూస్):** మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. యువతి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం యువతి.. గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ.. యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా.. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

## ప్రజా సమస్యలపై మండలిలో గళమెత్తాం

**మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**



**గుంటూరు,ఏప్రిల్2 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీగా ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడ తామని మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మ ణరావు తెలిపారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలపై శాసనమండలిలో రాజీలేని పోరాటం చేసి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. రాజ్యాంగ విలువలకు, లౌకిక వాద విధానాలకు కట్టుబడి నిజాయితీ, నిబద్ధతతో పనిచేశామని బుధవారం నాడిక్కడ తెలిపారు. ఎమ్మెల్సీగా కెఎస్.లక్ష్మణరావు మూడుసార్లు గెలు పొందారు. 2007, 2009లో కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి, 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. తాజాగా ఆయన పదవీ కాలం మార్చి 29తో ముగిసింది. ఉమ్మడి రాష్ట్రంలో 2007లో శాసనమండలి పునరుద్ధరణ తర్వాత ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి పిడిఎఫ్ తరపున ఎమ్మెల్సీలు ఏడుగురం గెలుపొందాం. మేమంతా కలిసి సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రజాసమస్యలపై ఉమ్మడిగా శాసనమండలిలో పలు అంశాలను లేవనెత్తేందుకు ఒక బృందంగా ఏర్పడ్డార. దీనికి ప్రొగ్రెసివ్ డెవలప్‌మెంట్ ఫ్రంట్ (పిడిఎఫ్) అనే పేరు పెట్టాం. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, కౌలు రైతులు, పేదల అభ్యున్నతి కోసం పనిచేయాలని నిర్ణయించార. ఇదే పద్ధతిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పనిచేస్తున్నారు ప్రజా సమస్యలపై సభలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాం. బయట ఉద్యమాలు చేసే ప్రజా సంఘాలకు సంపూర్ణ మద్ధతు ఇస్తూ వచ్చాం అని వివరించారు.

## పేదలకు ఇళ్లస్థలాలు : మంత్రి



**అమరావతి,ఏప్రిల్2(నినాదం న్యూస్):** పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూమి ఇళ్ల స్థలాల కోసం ఇస్తామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పని చేస్తున్నారని తెలిపారు.. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు తరిమేశారు... సీఎం చంద్రబాబు తిరిగి రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకువస్తున్నారని వెల్లడించారు.. ఇక, ఓ కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారి అందరికీ తల్లికి వందనం ఇస్తామని స్పష్టం చేశారు.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపిన ఆయన.. జలజీవన్ మిషన్ ని గత ప్రభుత్వంలో దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ జలజీవన్ మిషన్ ని గాడిలో పెట్టారని తెలిపారు.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో గోతుల నిర్మాణం జరిగింది అంటూ.. అప్పటి రోడ్ల పరిస్థితిపై సె–టైర్లు వేశారు.. అయితే, గత ప్రభుత్వ హయాంలో నిధులన్నీ ఏమైపోయాయో తెలియడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా సిమెంట్ రోడ్లు వేశామని గుర్తుచేశారు.

## కొడాలి నానికి బైపాస్ సర్జరీ



**ముంబై,ఏప్రిల్2(నినాదం న్యూస్):** గత కొద్దిరోజుల నుంచి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానికి గుడె ఆపరేషన్ జరిగింది. ఆయన గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి ముంబైకి వెళ్లారు. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. అక్కడి వైద్యులు తాజాగా కొడాలి నానికి బైపాస్ సర్జరీ చేశారు. సర్జరీ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరికొన్ని రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య వచ్చినట్లు– గుర్తించారు. ఆయన గుండెల్లో మూడు వాల్వ్ పూడుకు పోయినట్లు– తెలుస్తోంది. గత ఐదు రోజుల నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. తాజాగా, కొడాలి నానిని హైదరాబాద్ నుంచి ముంబై తీసుకెళ్లారు. ప్రత్యేక విమానంలో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో ముంబై తీసుకెళ్లారు. అక్కడి ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో సర్జరీ జరిగింది. అయితే, ఆయనకు గుండె సంబంధిత సమస్యలతో పాటు– మరికొన్ని వ్యాధులు కూడా ఉన్నట్లు సమాచారం.

# మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి ఉంటే వ్యాపారాభివృద్ధి సాధిస్తారు

- వేసవి కాలానుగుణంగా పరిస్థితులను బట్టి వ్యాపారాలను విస్తరించుకోవాలి
- అందించిన తోడ్పాటు అవకాశాలను ఉపయోగించుకొని పదిమందికి ఉపాధి ఇవ్వాలి
- అప్పటి నుండి ఇప్పటి వరకు నాణ్యత, టీ రుచిలో ఏలాంటి లోటులేదు చెల్లెమ్మ అంటూ కితాబుచ్చిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్02( నినాదం న్యూస్):** ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు.ఖమ్మం జిల్లా సమీకృత కార్యాలయం బస్ స్టాప్ సెంటర్ లోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలని కలెక్టర్ పలకరించారు. రోజు కలెక్టరేట్ కు వస్తూ, పోతూ చూస్తున్నాను జనం ఉంటూన్నారు. వ్యాపారం మంచిగా నడుస్తుందా, వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా బటర్ మిల్క్, లెమన్ వాటర్, మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాల ఉత్పత్తులతో నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సలహా ఇచ్చారు. నూతనంగా వివిధ రకాల చల్లని ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేశారు సంతోషం అని, ప్రజలకు నాణ్యమైన పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్లాస్టిక్ వస్తువులను నిర్మూలిస్తూ ప్రస్తుత ఉన్న కాలాన్ని అనుగుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను కొనసాగిస్తూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. ఉపాధి పొందడమే కాక ఆర్థిక బలంతో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.టీ స్టాల్ నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చాయ్ ని ఆదే నాణ్యతను, రుచి కొనసాగిస్తున్నందుకు ప్రశంసితూ అద్భుతమైన రుచితో టీ బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇవ్వారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్ ను మరిన్ని ఖమ్మంలో నెలకొల్పి మహిళలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి యూనిట్లను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను అంచనా వేస్తున్నామని అన్నారు.మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## హెచ్ సీయూ విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం ఖండిస్తున్నాం

### -ఖమ్మం టీడీపీ నేతలు



**ఖమ్మం, ఏప్రిల్02( నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో టిడిపి నేతలు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అమ్ముటకు ప్రయత్నించడం దుర్మార్గమని ఇది విద్యావ్యవస్థ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందని ప్రభుత్వం యూనివర్సిటీ భూమిని స్వాధీనం చేసుకోవడాన్నీ తెలుగుదేశం పార్టీ తరపున ఖండిస్తున్నామని. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధముగా భూములు అమ్మినదో, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో ప్రయత్నిస్తుందని, ఒకపక్క హైదరాబాద్ ప్రజలకు సరైన గాలి వెలుతురు లేక ఇబ్బంది పడుతుంటే, విశాలమైన యూనివర్సిటీ భూమిని విద్యార్థులను భవిష్యత్ తరానికి ఉపయోగ పడే మేదావులుగా మలచడానికి కావలసిన వనరుని ఎందుకు ఈ ప్రభుత్వం కాలరాస్తోందని, ఈ యూనివర్సిటీ భూమిని అక్రమించడానికి వెళుతున్న ప్రభుత్వ అధికారుల మీద వన్య ప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసులు పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారూ, ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా అడహాక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి కొండ బాల కరుణాకర్, మల్లెం పాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, చుండూరు రాజ రాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కోనేటి సురేష్, తాళ్లూరి నారా యణ, చావా నరేందర్, చల్లగుండ్ల రమేష్, చల్లగుండ్ల, జ్యోతిబసు, మల్లెంపాటి లహరిన్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయు భూముల అమ్మకాలపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

### - ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం



**నిజామాబాద్ ప్రతినిధి , ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో గిరిరాజ్ డిగ్రీ కాలేజ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిన్న యూనివర్సిటీలో భూములను చదును చేస్తున్న జెసిబిల అడ్డుకోవడానికి భూములను రక్షించుకోవడానికి వెళుతున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అడ్డుకొని ఇష్టానుసారంగా వారిని అరెస్ట్ చేయడం సరికాదని, ప్రజా పాలనలో విద్యార్థులపై ఉక్కు పాదం మోపడం ఏంటని ప్రశ్నించారు.

ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పి విద్యార్థులు ఉండే యూనివర్సిటీలో వం దలాది పోలీసులతో పాలన చేయడం దుర్మార్గమని , ఇది ప్రజా పాలన కదాని పోలీసుల పాలనగా మారిందని, వెంటనే హైదరా బాద్ సెంట్రల్ యూని వర్సిటీ భూముల అమ్మకాల నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ,నాయకులు వంశీ, శివాజీ ,రమేష్ ,తేజు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

### ఏప్రిల్ 30 వరకు చెల్లింపులకు అవకాశం

**కరీంనగర్, ఏప్రిల్ 2(నినాదం న్యూస్):** అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణ, ప్లాట్ల రెగ్యులరై జేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్. ఆర్.ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ



వెసులుబాటును సద్వి నియోగం చేసు కోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభ తరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలి పారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్. ఆర్. ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు.క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మం జూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీలోపు క్రమబద్ధీకరణ చేసుకో వాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియో గించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- 14 వరకు యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ
- రాజీవ్ యువ వికాసంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్02( నినాదం న్యూస్):** యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు.

ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఓబిఎంఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను మంచి కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలని అన్నారు.గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ లపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు మాత్రమే యాక్సెప్ట్ చేయడం జరుగుతుందని, లబ్దిదారులకు అర్హత ఉంటే తహసిల్దార్ ఫాస్ట్ ట్రాక్ లో అవసరమైన సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్దిదారులకు అవసరమైన బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి ప్రాక్టికల్ గా నడిచే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజావాణి తరువాత సమావేశం నిర్వహించి దరఖాస్తుల స్క్రూటిని, చేపట్టాల్సిన చర్యల పై చర్చించాలని అన్నారు. సెక్టార్ స్పెసిఫిక్ యూనిట్ లను సంబంధిత అధికారులు తప్పనిసరిగా సర్టిపై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 14 తర్వాత రాజీవ్ యువ వికాసం క్రింద వచ్చిన దరఖాస్తులు, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో ధృవీకరించిన దరఖాస్తులలో కొంత శాతం జిల్లా స్థాయి అధికారులు మరొక సారి పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జూన్ నెల నాటికి యూనిట్ల గ్రౌండింగ్ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం సంబంధిత లబ్దిదారులు లేదా కుటుంబ సభ్యులు మాత్రమే దరఖాస్తు చేయాలని, ఇతరులు దరఖాస్తు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ తో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఓపిక ఉన్న అధికారులను పెట్టాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంక్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి

- చలివేంద్రాల సమర్థ నిర్వహణకు చర్యలు
- ప్లాస్టిక్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్02( నినాదం న్యూస్):** ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండలాల్లో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు త్రాగు నీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని అన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో బస్ స్టాప్, ఆటో స్టాండ్‌ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా.బి.పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు,సంబంధితఅధికారులు, పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ సాఫీగా జరగాలి



కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ ప్రతినిధి , ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల 21వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన వెంట ఉన్న అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, బుధవారం మధ్యాహ్నం నాటికి 3183.095 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ పూర్తయ్యిందని, మొత్తం కోటాలో 38 శాతం పంపిణీ జరిగిందని కలెక్టర్ వివరించారు. కాగా, జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, రేషన్ డీలర్ హిమబిందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి పార్థసారథి, నగర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి విక్కీ యాదవ్ తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది

### - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేపల్లి 1 రేషన్ షాప్ లో బుధవారం నాడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు పథకాలను విజయవంతంగా నిర్వహిస్తూ, మేనిఫెస్టోలో లేని రాజీవ్ యువ వికాస పథకం, సన్న బియ్యం పంపిణీ పథకాలను ప్రారంభించటం జరిగిందని, అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.86 కోట్ల మందికి సన్న బియ్యం మంజూరు చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సన్న బియ్యం పథకము వలన బ్లాక్ మార్కెట్లో సైతం బియ్యం రేటు తగ్గిపోయిందని, ప్రభుత్వం ఇచ్చే ఈ సన్న బియ్యం లో పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయని, దీనివలన రక్తహీనత సమస్య, క్యాల్షియం లోపంతో ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని, చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం లాగా ఉపయోగపడుతుందని, ఉచితంగా ఇచ్చే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయి, మాజీ ఉపసర్పంచ్ ధరావతు లాలు, రేషన్ షాప్ డీలర్ల జిల్లా కార్యదర్శి బానోతు నరసింహ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎస్ కే రబ్బానీ పాషా శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ వల్లంకొండ రాములు, చిర్రా అచ్చయ్య భానోత్ రామచంద్రు, పిట్టల ఉపేందర్, బొమ్మగాని నాగేంద్రబాబు, గుండ్ల వెంకన్న మంద రవి పాల్గొన్నారు.

## కేపిఆర్ పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**సత్తుపల్లి, ఏప్రియల్ 2 (నినాదం న్యూస్):** ఈ విద్యా సంవత్సరం సంబంధించి ఎస్ఎస్సి బోర్డు నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షలు నేటితో ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక కేపిఆర్ గౌతమ్ పాఠశాలలో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఆ పాఠశాల యాజమాన్యం మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి పదో తరగతి విద్యార్థుల యొక్క అనుభవాలు విద్య ప్రణాళికలో వాళ్లు చూపిన శ్రద్ధ అంశాలపై మాట్లాడి రాబోయే రోజుల్లో వారందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులు కే పి ఆర్ విద్యాసంస్థలకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అత్యంత బాధతో పాఠశాల ప్రాంగణం నుంచి బయలుదేరడం అక్కడికి వచ్చినటువంటి తల్లితండ్రులకి ఒకింత బాధ కలిగించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఎం ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్02( నినాదం న్యూస్):** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్రు గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరెట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి

**ఖమ్మం, ఏప్రిల02( నినాదం న్యూస్):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఉదయం 9.00 నుంచి 9-30 గంటల వరకు ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10-30 గంటలకు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14 న బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మహనీయుల జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆటిజం దినోత్సవం



**నిజామాబాద్ ప్రతినిధి , ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** నగరంలోని మారుతినగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో బుధవారం ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిజం అనేది ప్రతి 4,000 మంది పిల్లల్లో ఒకరికి వస్తుందని దీనిపై ఎన్నో అధ్యయనాలు జరిగినప్పటికీ ఆర్టిజం పిల్లలు ఏ కారణం వల్ల పుడతారో ఏ కారణాల వల్ల పుడతారో తెలవలేదని చాలామంది చాలా విధాలుగా అపోహలు పడతారని ప్రధానంగా ఆటిజం పిల్లలు అధికంగా ఫోన్ వాడడం వల్ల, జన్యుపరమైన లోపాల వల్ల ,తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు వచ్చే జాండీస్ వల్ల, పౌష్టికాహార లోపం వల్ల ఆటిజం పిల్లలు పుడతారని ప్రజలు అపోహబడుతారు కానీ వీరు ఏ కారణాల వల్ల పుడతారు అనేది ఇంతవరకు ఏ అధ్యయనం నిరూపించలేదన్నారు. ఆటిజం పిల్లల్లో కొంతమందికి నార్మల్ ఆక్టివ్ ఉంటుందని కానీ వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి తల్లి దండ్రులకు అవగాహన లేదని చాలా చాలామంది ప్రముఖ వ్యక్తులను చూసినట్లయితే ఆల్బర్ట్ ఐన్స్టీన్, స్టీవ్ జాబ్స్, ఎలాన్ మాస్క్, అబ్రహం లింకన్ లాంటి ప్రముఖ వ్యక్తులు ఆర్టిజం పారిన పడినప్పటికీ ఉన్నత శిఖరాలను చేరుకోగలిగారని కానీ ఇలాంటి పిల్లలకు ఎలాంటి శిక్షణ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందుతారో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన డాక్టర్ వికాస్ మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ ఆటిజం పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వారు నేర్చుకోగలుగుతారని వారిని ఎలాంటి ఒత్తిడికి గురి చేయరాదని ఆటిజం పిల్లలు చిన్న వయసులోనే అది నేర్చుకో ఇది నేర్చుకో అలా ఉండాలి ఇలా ఉండాలి అని ఒత్తిడికి గురి చేస్తారని, ఈ ఒత్తిడి వల్ల వారు నేర్చుకోలేకపోతారని నార్మల్ పిల్లలు నేర్చుకున్నంత స్పీడ్ గా వీరు నేర్చుకోలేరని వీళ్ళకి రిలాక్స్ మూడ్ లోనే శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం పాల్గొన్నారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపంపిణీ



.మంగపేట, ఏప్రిల్ 02 (నినాదం న్యూస్) : సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పాలన అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మంగపేట అధ్యక్షులు మైల జయరాంరెడ్డి అన్నారు. మంగపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన 16 మందికి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ ( ముఖ్యమంత్రి సహాయ నిధి ) చెక్కులను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ.హిదాయతుల్లా నివాసం వద్ద బుధవారం లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మైల జయరాంరెడ్డి మాట్లాడుతూ సీయం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ కుటుంబానికి సీయం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేలా చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మంగపేట అధ్యక్షులు మైల జయరాంరెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, డివిజన్, మండల , గ్రామ స్థాయి నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

### -ప్రభుత్వాల హామీలతో ఆనందపడడం తప్ప ఒరిగిందేమీ లేదు

### -మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు సాంబశివరావు



.మంగపేట, ఏప్రిల్ 02 ( నినాదం న్యూస్ ) : ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు జర్నలిస్టు సంక్షేమంపై దృష్టి సారిస్తామని ఎన్నికల సమయంలో హామీలే తప్ప నేటికి నెరవేరిందేమి లేదని మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు కటుకూరు సాంబశివరావు అన్నారు. మండల కేంద్రమైన మంగపేటలో బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో కటుకూరు సాంబశివరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో జర్నలిస్టులున్నారని, ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చి ఆదుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను ఉద్యమం ఉప్పెనలా మారడానికి జర్నలిస్టులదే ప్రధాన పాత్ర అని గుర్తుచేశారు. ఎన్నో సంవత్సరాలుగా అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలు చేయడంతో విని ఆనందపడటం తప్ప నేటికీ ఒరిగిందేమీ లేదన్నారు. గతంలో ప్రతిపక్ష శాసనసభ్యురాలుగా ధనసరి అనసూయ (సీతక్క) ఉన్నప్పుడు స్థానిక జర్నలిస్టులకు అండగా నిలిచి కేటాయించాల్సిన భూమిని సైతం పరిశీలించడం జరిగిందని కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడడంతో మరింత జాప్యం నేటికీ కొనసాగుతుందన్నారు. మంత్రి సీతక్కకు ఈ విషయం పై పూర్తి అవగాహన ఉన్నందున మరికొంత దృష్టిసారించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పెద్దన్న పాత్ర పోషించి జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. జర్నలిస్టులవి గొంతెమ్మ కోరికలేమి కాదని రాష్ట్రంలో కొందరు నాయకులు తమ నియోజకవర్గాలలో ఇదివరకే పరిష్కార మార్గాలు చూపారన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి అర్హత కలిగిన జర్నలిస్టుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు.

## అభివృద్ధిని ఓర్వలేకనే అసత్య ఆరోపణలు



మహాముత్తారం, ఏప్రిల్ 02, (నినాదం న్యూస్): మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం మహాముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణాకర్, గిరిజన జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఆలోత్ రూబీన్ నాయక్, నేతకానీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రాజబాబు నేత మాట్లాడుతూ మంథని-శివారం గోదావరి నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు ప్రయోజనం ఉందని, చిన్న,సన్నకారు రైతులు కూరగాయలు అమ్ముకునే వ్యాపారులు జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు స్థానికుడు కాదనే రీతిలో పదేపదే మాట్లాడుతున్నాడని, మంత్రి శ్రీధర్‌బాబు మంథనిలోనే జన్మించారనే విషయాన్ని గుర్తించాలన్నారు. శివ్వారం పరిసర ప్రాంత ప్రజలు నిత్యం మంథనికి రాకపోకలు సాగిస్తుంటారని, వ్యాపార లావాదేవీలు కూడా ఇక్కడి నుంచే జరుగుతాయనే విషయాన్ని గుర్తెరుగాలన్నారు. ఆరెంద మానేరు, బోయిన్ పేట వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయాలనే చెప్తున్న పుట్ట మధు పదేండ్లు అధికారంలో ఉండి ఏం చేశావని ప్రశ్నించారు. ఆరెంద, బోయిన్ పేట బ్రిడ్జి నిర్మాణాల కోసం మంత్రి శ్రీధర్ బాబు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు వారు తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నేతకానీ సంఘాలు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

### - శేష జీవితం ప్రశాంతంగా జరుపుకోవాలి

### - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి ఎప్రిల్ 02, (నినాదం న్యూస్): ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ పదవి విరమణ తప్పని సరి ఉంటుందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ పోరిక లాల్ సింగ్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఆయన పూలమాల శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1987 వ సంవత్సరంలో లాల్ సింగ్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 38 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారని, శాంతి భద్రతల పరిరక్షణలో తనవంతు పాత్రను పోషించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం పోలీస్ అధికారుల సంఘం నేత యాది రెడ్డితో పాటు ఎస్సై లాల్ సింగ్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 30 వేల విరాళం

### - మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 02 (నినాదం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ నూతన ఆలయ నిర్మాణానికి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ను బుధవారం మరిపెడ మండలం బీచ్ రాజుపల్లి గ్రామంలో యాదవ సంఘం కమిటీ సభ్యులు కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన గుడిపూడి నవీన్ రావు గుడి నిర్మాణానికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా గుడిపూడి నవీన్ రావుని యాదవ సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్,కొమ్ము చంద్రశేఖర్,కోడి శ్రీకాంత్,వల్లపు లింగయ్య, కొమ్ము లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము ఐలయ్య,కోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం సర్కారు చారిత్రాత్మక నిర్ణయం

- ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి సంక్షేమపథకాన్ని అమలు చేసి తీరుతాం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క





.ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ ద్వారా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రం, వెంకటాపూర్ మండల కేంద్రం, గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్మమని, ప్రతి కుటుంబం సన్నబియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే ఆలోచనతోనే సన్నబియ్యం పంపిణీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఆమె అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని, ప్రతి సంక్షేమ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి తీరుతామని ఆమె స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, పదేండ్లలో జరుగని అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

**.కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ...**ములుగు జిల్లా కేంద్రంతో పాటు వెంకటాపూర్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ములుగులో 20మంది, వెంకటాపూర్‌లో 36మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు..**చలి వేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి...**

ములుగు మండలం జంగాలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తీని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక సేవలో బాగంగా ఈ వేసవికాలంలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో డి సిఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డిఎండిసిఎస్ఓ రాంపతి, తహసిల్దార్‌లు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన్ కుమార్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### •హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



.ఎల్కతుర్తి, నినాదం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ స్థలానికి భూమి పూజా కార్యక్రమం నిర్వహించిన జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజతోత్సవ సభకు 10 లక్షలకు పైగా జనం వస్తున్న సందర్భంగా సభ ప్రాంగణనికి ఈరోజు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ పైన వ్యతిరేకతతో జనం ఉన్నందున సభ భారీ ఎత్తున సక్సెస్ అయ్యే అవకాశం ఉన్నందున సభ ప్రాంగణా పనులను ఈరోజు నా ప్రారంభించడం జరిగింది రాష్ట్రం నాలుగు మూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యం అన్ని విధాల సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు అనంతరం మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు పార్టీ మీటింగ్ కు వస్తున్న కార్యకర్తలకు వాటర్ బాటిళ్లు అందుబాటులో ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఎవరికీ ఇబ్బందులు జరగకుండా చూసుకునేందుకు కార్యకర్తలు స్థానిక నాయకులు కష్టపడి పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శాసనసభ్యులు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కల్లపల్లి రవీందర్రావు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. నరేందర్ చల్ల ధర్మారెడ్డి శంకర్ నాయక్ గ్యాదారి బాలమల్లు ఎక్స్ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి మదన్మోహన్రావు దేవేందర్రావు సాంబమూర్తి గౌడ్ రాజేశ్వరరావు అల్ల కొండ రాజు వెంకటేష్ యాదవ్ దుకిరే రాజేశ్వరరావు ప్రేమ్ సాగర్ రావు వేముల సమ్మయ్య దుగ్యాని సమ్మయ్య ప్రసాద్ సాతూరి చంద్రమౌళి సతీష్ శివాజీ బాబు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ వలి పాషా యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్ సాంబరాజు ఫుట్కూరి కార్తీక్ మురళి నవీన్ రంజిత్ కుమార్ అనిల్ అంచనగిరి స్వామి ఆర్కె మహిళా నాయకులు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### •ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



.భూపాలపల్లి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్): బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసుదన్




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02( నినాదం న్యూస్):యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ సింగ్ మధుసుధన్ అన్నారు. బుధవారం సూర్యాపేట మండలం ఏనుబాముల గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా గ్రామంలోని యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకూడదని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల నడవడికను గమనించాలని సూచించారు. యువతకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దిశనిర్దేశం చేస్తే బలమైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందరిని కలుపుకుపోయే పార్టీ కాంగ్రెస్



నూతనకల్ ఏప్రిల్ (నినాదం న్యూస్): మండల పరిధిలోని పెదనేమిల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యాస జనతరెడ్డి కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణ గల కార్యకర్తగా ఉన్నారు. అందుకుగాను తన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ జనతా రెడ్డిని పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జనతా రెడ్డి మాట్లాడుతూ..నా మీద నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని,తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పెద్దలు ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, వేణారెడ్డి, జన్నారెడ్డి వివేక్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



.డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 02 (నినాదం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి,మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 02 (నినాదం న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మరియు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీనివాస్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ గంగాధర్ జనార్ధన్ ఆధ్వర్యంలో మరిపెడ మండలం పరిధిలో గల ఎల్లంపేట గ్రామంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు బడుగు బలహీన అణగారిన వర్గాల వారికి చేసినటువంటి సేవలను కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షుడు బొమ్మనపల్లి నాగరాజు ( వేదశ్రీ క్లాత్ స్టోర్) అలాగే బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు జక్కుల నాగరాజు,ఓబీసీ మోర్చా మండల టౌన్ ఉపాధ్యక్షుడు వెన్ను సాగర్,ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు రూరల్ గంధసిరి వెంకన్న ఆనేపురం,ఎల్లంపేట గ్రామ ప్రజలు పాల్గొని వారి యొక్క సేవలను గుర్తుకు తెచ్చి ప్రసంగించడం జరిగింది...

## హెచ్‌సియు భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

నూతనకల్ ఏప్రిల్ 2(నినాదం న్యూస్):హెచ్ సి యు భూముల వేలాన్ని ఆపి వేయాలని వెంటనే ఆ భూములను యూనివర్సిటీ అప్పగించాలని డిమాండ్ చేస్తూ నూతనకల్ మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకొని యూనివర్సిటీలపై కక్ష కట్టిందని వాటి భూములను కాజేసి తన అనుయాయులకు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని అన్నారు. గతంలో విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు వ్యతిరేకించినా అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టు నిర్మాణం పేరిట 100 ఎకరాలు లాక్కున్నారని, ఇప్పుడు డెవలప్మెంట్ పేరుతో 400 ఎకరాల హెచ్ సి యూ భూములు దొబ్బడానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వేలాన్ని నిలిపియాలని డిమాండ్ చేశారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

భూపాలపల్లి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో సాంఘిక శాస్త్రం పరీక్ష ఈరోజు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలిపారు. బుధవారం పరీక్షలు ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 3449 విద్యార్థులకు 3442 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగయ్యపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ , ఆదర్శ పాఠశాల గణపురం సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి లను సందర్శించారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- **జేఎంసీ కమిషనర్ వసంత**



**జవహర్ నగర్, ఏప్రిల్2 (నినాదం న్యూస్) :** రాజీవ్ యువ వికాస పథకాన్ని జవహర్ నగర్ లో ఉన్న అర్హులైన పౌరులందరూ సద్వినియోగం చేసుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొ రేషన్ కమిషనర్ వసంత తెలిపారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని పథకంలో లబ్ధి పొందేందుకు ఇదివరకే మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత డాక్యు మెంట్లను దరఖాస్తు ఫారం తో సహా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో ఏప్రిల్ 14వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారు రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో తదితర సంబంధిత రుజువు పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జవహర్ నగర్ లో ఉన్నటువంటి పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాలు అందుకోవాలని పిలుపునిచ్చారు. ఇది తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన పథకమని తెలిపారు.

## హిందూ సేవా సమితి (గోశాల) ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు ఉచిత ఆవుపాల పంపిణీ



**జవహర్‌నగర్ ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం వద్ద గల హిందూ సేవా సమితి గోశాలలో భాను కృష్ణ నేత ఆధ్వర్యంలో పౌష్టికాహారమైన ఆవుపాలను ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మ పాల వలె ఆవు పాలు కూడా శ్రేష్టమైన బలవర్ధకమైన ఆహారమని ఈ ఆవు పాలను ఒకటి నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు వితరణ చేయడం అభినందనీయమని వితరణ కర్త బానుకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, స్వచ్ఛమైన ఆవుపాలను పేద కుటుంబాలైన పిల్లలకు ఉచితంగా అందివ్వడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి గోశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. గోశాల అభివృద్ధికి మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మున్ముందు ఈ గోషాల మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం భాను కృష్ణ నేతను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, బిజెపి సీనియర్ నాయకులు కాలేరు రామోజీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, వెంకటేష్, బిరోజు నరేష్, పద్మారావు తదితర నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** సర్దార్ సర్వాయి పాపన్న గోల్డ్ వర్ధంతి సంద ర్భంగా ఓల్డ్ ఆల్వాల్ ఐజి స్టాచు దగ్గర నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గం ముఖ్య నిర్వాహకులు లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి , కో కన్వీనర్ సి ఎల్ యాదగిరి, కాలనీ ప్రెసిడెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, సాయిరాం గౌడ్, సురేందర్ రెడ్డి, ఉదయ్, సంతోష్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళ అధ్యక్షురాలు వీనస్ మేరీ ,శశికళ, నిర్మల, సత్తయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, వేణుగోపాల్ గౌడ్, శరత్ గౌడ్, మల్లేష్ గౌడ్, కృష్ణ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల విప్లవ వీరుడని, తెలంగాణలో తొలి బహుజన రాజ్య స్థాపకుడు అని, మొగలు పాలకుల గుండెల్లో సింహ స్వప్నం చూపించిన పోరాట వీరుడని కొనియాడారు.

## రాజ్యాంగ పరిరక్షణకు జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

- **కొలను హనుమంత రెడ్డి**




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కులను హనుమంత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర , మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, విజయ్, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- **ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ షంబీపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## రూ 6.2 కోట్లు ఎన్‌డీపీ నిధులతో బాక్స్ డ్రైన్ నిర్మాణం

- **పనులకు శంకుస్థాపన చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డ్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్2 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం నేరేడ్‌మెట్ డివిజన్ ఎంప్లాయిస్ కాలనీ నుంచి సాయికృష్ణ ఎన్‌క్లేవ్ కు 2 ఏళ్ల క్రితం పెట్టిన బాక్స్ డ్రైన్ పనులకు అనుమతి రావడంతో, 6.2 కోట్లు ఎన్‌డీపీ కింద బుధ వారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి.. గతంలో ఎస్ఎన్డీపీ కింద 40 కోట్లతో యాప్రాల్‌లో పనులు పూర్తి చేసి యాప్రాల్‌కి వర్షాకాలంలో 20 సంవత్సరాల నుండి పెద్ద సమస్య పరిష్కరించడం జరిగింది ,అలాగే ఈ పనులు కుడా పూర్తి అయిపోతే ఇక్కడ కాలనీ వాళ్ళకి కూడా వర్ష కాలం ఎలాంటి ఇబ్బంది ఉండదు అని కార్పొరేటర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, పరమేష్, శర్మ, సత్యనారాయణ, రాజి రెడ్డి, పర్వతాలు,శ్యామ్, అకారం సాయి, పవన్, నవీన్ గౌడ్, ఆల్బర్ట్, పంకజం, సుదర్శిని, షాలిని, ఎస్ఎన్డీపీ అధికారులు, కాలనీ సభ్యులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక పార్టీ

- **దేశ ప్రజల మధ్య మత వైషమ్య విభజన రాజకీయాలు చేస్తుంది**
- **కంటోన్మెంట్‌కు ఎన్నికలు నిర్వహించకుండ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నరు**
- **కాంగ్రెస్ పార్టీ పాద యాత్రలో ఎమ్మెల్యే శ్రీగణేష్**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** దేశం లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక విధానా లను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపూ- జై భీం- జై సంవిధాన్ అభియాన్ లో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో కార్యక్రమ కోఆర్డినేటర్ ఆర్యవైశ్య ఛైర్ పర్సన్ కల్వ సుజాత ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. బాపూజీ నగర్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి ప్రారంభించిన పాదయాత్ర బోయిన్ పల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకూ సాగింది. బిజెపి విధానాలు రాజ్యాంగ దళిత వ్యతిరేక విధానాలని, 400 సీట్లు వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాం గాన్ని మారుస్తామని అనడంతో పాటు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానిం చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి కులం పేరుతో మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుం దని, రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు. కంటోన్మెంట్ బోర్డు కు ఎన్నికలు జరిగి పదేళ్లు దాటినా మళ్లీ ఎన్నికలు పెట్టకుండా నామినేటెట్ మెంబర్ తో నడుపుతూ ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఇలా ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే బిజెపి మాయలో పడకుండా దేశాన్ని , దేశ ప్రజలను కాపాడుకోవడానికి వాడవాడలా తిరుగుతూ ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తూ.. రాజ్యాంగ విలువలను తెలియ చేస్తూ చేపట్టిందే జై బాపూ- జై భీం- జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర అన్నారు. ఈ కార్యక్రమం కంటోన్మెంట్ వ్యాప్తంగా చేపడుతామని కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటిఇంటికి వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తారని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు.

## హనుమాన్ దీక్ష ఆరోగ్య రక్ష

- **హనుమత్ దీక్ష ధరించిన చేవెళ్ల వాసులు**



**చేవెళ్ళ, ఏప్రిల్ 2(నినాదం న్యూస్):** హనుమాన్ దీక్ష ఆరోగ్య రక్ష అని ఆధ్యాత్మిక చింతన ద్వారా మనిషికి ప్రశాంతత ఏర్పడుతుం దని అర్చకులు అర్చకులు వాసుదేవ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం చేవెళ్ల ప్రాంతానికి చెందిన భక్తులు హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవ్ మాట్లాడుతూ... హనుమాన్ దీక్ష వల్ల మానసిక ఏకాగ్రత సిద్ధిస్తుందని, అదే విధంగా త్రికరణ శుద్ధి, మనసా వాచా కర్మణా.. పూజల వల్ల భగవంతుని అనుగ్రహం పొందుతారని తెలిపారు. దీక్ష చేయడం వల్ల మనిషిలో ఉన్న దుర్గుణాలు నశించి సద్గుణాలు వృద్ధి చెందుతుందన్నారు. హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దేశం కోసం, ధర్మం కోసం హనుమాన్ దీక్ష తీసుకోవడం గొప్ప విషయం తెలిపారు. దీక్ష తీసుకున్న వారిలో గొంగుపల్లి రాఘవేందర్, అత్తెల్లి జగదీశ్వర్ రెడ్డి, విశ్వరూప చారి, చంద్రశేఖర్, వెంకటేష్, మద్దూరి నర్సింలు, బూర్ల సురేష్, శ్రీపాల్, మహేందర్, సాయిగణేష్ చారి, సురేందర్, నాగశివ చారి లు ఉన్నారు.

## పేదోడి కడుపు నింపడానికి సన్నబియ్యం పంపిణీ

- **గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండు యాదవ్**



**చేవెళ్ల ఏప్రిల్ 02 (నినాదం న్యూస్):** పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి తెల్లకార్డు ఉన్న ప్రతి వ్యక్తికి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పాండు యాదవ్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని తంగడపల్లి గ్రామంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నా పేరు చూస్తుందని అన్నారు. పేదోడి కడుపు నింపడానికి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజలు సన్న బియ్యం పంపిణీ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు సత్తయ్య గౌడ్ డీలర్ ఎండి సలీం ఎండి సల్మాన్ ఖాన్ పి శివకుమార్ యాదవ్ కె అరుణ్ యాదవ్ కే మహేష్ గౌడ్ ఎండి అక్రమ్ పాషా ఎండి ఆసిఫ్ జి రాఘవరెడ్డి జి రాజు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీస్ కార్యాలయంలో పాత వస్తువుల వేలం

- **ఏప్రిల్ 4న అంబర్ పేట్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ వద్ద**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్02,(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ కు సంబంధించిన, అంబర్‌పేటలోని సిఎఆర్ పరేడ్ గ్రౌండ్, హెడ్ క్వార్టర్స్ నందు సేకరించి ఉంచిన కాలం చెల్లిన పనికిరాని వస్తువులను బహిరంగ వేలం నిర్వహించాలని రాచకొండ కమిషనరేట్ నిర్ణయించడం జరిగింది. ఫర్నిచర్ వస్తువులు అనగా, టేబుల్స్, కుర్చీలు మొదలైనవి, ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా యూపీఎస్ బ్యాటరీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, వాటి సంబంధిత ఉపకరణాలు, ట్రాఫిక్ వస్తువులు అనగా కోన్‌లు, బారికేడ్‌లు, రిఫ్లెక్టివ్ జాకెట్లు, బొల్లార్డ్‌లు మొదలైనవి ఐటీ కమ్యూనికేషన్స్ విహెచ్ పి సంబంధిత పరికరాలను ఈ నెల 4న ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయం జరుగుతుంది అని ప్రకటించారు.కొనుగోలుదారులు,బిడ్డర్లు కాలం చెల్లిన,పనికిరాని వస్తువులను డీసీపీ, సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లేదా పరేడ్ గ్రౌండ్, సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, వారి నుండి ముందస్తు అనుమతి తీసుకుని, వ్యక్తిగతంగా పరిశీలన చేసుకునే అవకాశం కూడా కల్పించబడుతోంది. ఆసక్తి కలవారు ఈ నెల 4న ఉదయం 10.30 గంటలకు అంబర్‌పేటలోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగే బహిరంగ వేలంలో పాల్గొనగలరు.

## చెట్టిపల్లి సుదర్శన్ రెడ్డికి ఎమ్మెల్యే నివాళులు



**అల్వాల్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** కీ. శే. చెట్టిపల్లి సుదర్శన్ రెడ్డి పెద్ద కర్మ తేదీ2 రెండున రోజున ఎస్ వి ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నిర్మించారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై సుదర్శన్ రెడ్డికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అరవిం ద్ రెడ్డి, రాజి రెడ్డి సుదర్శన్ రెడ్డి మంచి తన వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పి సురేందర్ రెడ్డి, డోలి రమేష్ పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సర్వాయి పాపన్న

- **శంకర్‌పల్లి పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సట్టగళ్ల సత్యనారాయణ గౌడ్**



**చేవెళ్ల, ఏప్రిల్2(నినాదం న్యూస్):** పోరాట యోధుడు గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని సట్టగల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మున్సిపల్ పరిధిలో గల కల్లు దుకాణం ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ 17వ శతాబ్దాంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో సర్దార్ పాపన్నకు ఘనంగా నివాళులు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్02,(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అదనపు కలె క్టర్ హరిప్రియ జిల్లా ఉన్నత అధికారులు, గౌడ సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాపన్న చరిత్రను ఆయన బడుగు బహుజన జాతుల కోసం చేసిన కృషి గురించి వక్తలు మాట్లాడుతూ వివరించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**అల్వాల్, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** అల్వాల్ డివిజన్ కు చెందిన రాములమ్మ కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూపాయలు 24.000వేలు మంజూరైన చెక్కు ను బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ప్రభుత్వ పథకాలు పేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## యూనివర్సిటీ వీసీ ఆల్దాస్ జానయ్య చిత్రపటానికి పాలభిషేకం



**మహేశ్వరం, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆల్దాస్ జానయ్య చిత్రపటానికి నాన్ టీచింగ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఎస్. జయరాం, ఆర్గనైజేషన్ సెక్రటరీ వి. యాదగిరి సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. బుధవారం ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని దాదాపు 8 కృషి విజ్ఞాన కేంద్రాలు రాష్ట్రవ్యాప్తంగా రైతుల కోసం పనిచేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో 8 కె వి కె ల్లో సిబ్బంది నాన్ టీచింగ్ టెక్నికల్, డ్రైవర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, పోస్టులు పనిచేసే సిబ్బంది దాదాపు 64 మంది ఉన్నారన్నారు. గత అధికారులు బడ్జెట్ సరిపోవుగా సిబ్బందుల పోస్టులను తగ్గించి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఎంప్లాయిస్ ను తీసుకునేవారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ అల్దాస్ జానయ్య ఆదేశం ఇవ్వడంతో మరో కే వీ కే లు మూడు కొత్తవి గా మొత్తము 64 పోస్టులను రెగ్యులర్ సిబ్బందిని నింపుతానని హామీ ఇచ్చారున్నారు. పరిపాలన భవనం వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవిత, సులోచన, రవీందర్ రెడ్డి, సుమలత, సురేఖ, వనిత, సతీష్, రాజేష్, భాస్కర్, రామలక్ష్మి, మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు


- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి



జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్): ఈ నెల 4 నుండి జరగనున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం ఇల్లందకుంట తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగింది. బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 16 వరకు ఇల్లందకుంట దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు అంతరాయం లేకుండా చూడాలని, అధిక లోటును దృష్టిలో ఉంచుకొని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులు వివిధ మార్గాల ద్వారా వచ్చే అవకాశం ఉన్నందున సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భారీకేడ్లు, లైటింగ్, తాగునీటి సదుపాయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. జిల్లాతో పాటు ఇతర జిల్లా నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపించాలని సూచించారు. స్వామివారి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా లైవ్ టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలని అన్నారు. ఫైర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఇల్లందకుంట దేవస్థానం అతి పెద్దదని అన్నారు. ఈసారి సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి భక్తుడికి భోజనం, తాగునీరు అందిస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఉత్సవాల కోసం 6 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు వెయ్యి వాహనాలు పార్కింగ్ చేయవచ్చని అన్నారు. సీసీ కెమెరాలతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫోల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రమేష్, ఏసీపి శ్రీనివాస్, ఆలయ ఈవో సుధాకర్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



మల్యాల, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం మల్యాల మండలంలోని నూక పల్లి గ్రామంలో బుధవారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. అనంతరం మద్దుట్ల గ్రామంలోని పదవ వార్డులో గ్రామస్తులు నీటి కొరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నూతనంగా బోర్వెంచి మోటర్ బిగించి నీటిని ప్రారంభించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 48 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా ,ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, తాసిల్దార్ మునీందర్, ఆర్ ఐ తిరుపతి ,పార్టీ అధ్యక్షుడు అనందరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, నాయకులు దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, రామలింగారెడ్డి, పోతాని రవి, చెవుల మద్ది శ్రీనివాస్, తాళ్ల హరినాథ్, ఎండి ఇమామ్, ముద్దం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జి.వి రమణ



కరీంనగర్, ఏప్రిల్ 2(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణం అశోక్‌నగర్‌లోని రేషన్ షాప్ నెంబర్ 106 లో బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి నాయకులు జి వి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరోనా సమయం నుండి నేటి వరకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత రేషన్ అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 40 ఖర్చుపెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఐదు కిలోలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో మాత్రమే ఇస్తుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. అలాగే రేషన్ బియ్యం కోసం కేంద్రం నలభై రూపాయలు ఖర్చు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ఖర్చు చేసి నేడు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

## కోమాలో ఉన్న రోగి కుటుంబానికి ఇరవై వేల ఆర్థిక సాయం



కరీంనగర్, ఏప్రిల్ 2(నినాదం న్యూస్): గత నెల 2వ తేదీన ప్రమాదానికి గురైన చట్ల సమ్మయ్య కు డాక్టర్ బి.ఎన్ రావు స్పందించి 20వేల ఆర్థిక సాయం అందించారు. మార్చ్ 2 తేదీన ప్రమాదానికి గురైన చట్ల సమ్మయ్య నెల రోజులుగా కోమాలో ఉన్నాడు, హైదరాబాదులో తలకి ఆపరేషన్ చేయించు కుని రెండు వారాల తర్వాత కరీంనగర్ ప్రముఖ ఆసుపత్రికి తర లించారు, అనంతరం అక్కడ ఒకవారం రోజులు ఉన్న తర్వాత రోగి ఆరోగ్యం కుదుట పడకపోవడంతో నగరంలోని ఒక రిహా బిడేషన్ సెంటర్లో వైద్యం పొందుతున్నాడు, నెల రోజులుగా వైద్య ఖర్చులు సుమారు పది లక్షల వరకు ఖర్చ ఖర్చు అయినాయి, కడు నిరు పేద కుటుంబమైన సమ్మయ్య కుటుంబానికి డాక్టర్ బి.ఆర్ తమ ఫౌండేషన్ ద్వారా ఇరవై వేలు ఆర్థిక సాయం చేసి వారి కుటుం బానికి అండగా నిలబడ్డారు, అంతేకాకుండా ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి పేషెంట్‌కి తగిన వైద్యం అందించాలని కోరారు.

## శ్రీరాముల పేట అంగన్వాడి సెంటర్లో ప్రీ స్కూల్ మేళా



జమ్మికుంట,ఏప్రిల్ 2 (నినాదం న్యూస్): వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ లో బుధవారం ప్రీ స్కూల్ మేళ కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ స్వర్ణ రాణి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు ,బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల 3 నుండి 6 సంవత్సరాలు అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగు తుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం, కురుకురేలు అందిస్తూ, ఆరోగ్యవం తులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూ నిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసె స్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడి కేం ద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోష కాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉప యో గపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని, అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీ స్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ,ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రూ. 25 కోట్ల నిధులతో స్టేడియంలో సౌకర్యాలు

### - మాజీ మేయర్ బిజెపి నాయకులు వై సునీల్ రావు



కరీంనగర్, ఏప్రిల్ 2(నినాదం న్యూస్): నగరంలో యువకులు, విద్యార్థులు, క్రీడల పట్ల ఆసక్తి ఉంది. ప్రావీణ్యం సంపాదించాలన్న ఆలోచనలో ఉన్నారని నగర మాజీ మేయర్ వై సునీల్ రావు అన్నారు. బుధవారం రోజున జరిగిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,అవకాశాలు లేక చాలా రోజులుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్న కేంద్ర యూత్, క్రీడల శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ ను కలవడం జరిగింది. క్రీడా కారులకు అంబేద్కర్ స్టేడియంలో సరైన వసతులు లేవనే విషయాన్ని క్రీడ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి. సౌకర్యాలు కల్పించాలని వినతి సమర్పించారు. క్రీడా సదుపాయాలు కల్పించాలని కోరుతూ, అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరడం జరిగింది. అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారులు, యువకులు, విద్యార్థుల కోసం 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ ను అందుబాటులోకి తేవాలని, రాత్రి సమయంలో కూడ క్రీడలు జరిపేందుకు సదుపాయంగా ఉండాలని ఫ్లడ్ లైట్స్, స్టేడియం గ్యాలరీలో పై కప్పు ఏర్పాటు చేయాలని మన్ సుక్ మాండవీయ ను కోరడం జరిగింది.

కేంద్ర మంత్రి మన్ సుక్ మాండవీయ పూర్తిస్థాయిలో హామీ ఇచ్చి.. డీపిఆర్ పంపిస్తే వెంటనే సాంక్షన్ ఇస్తామని బండి సంజయ్ కి హామీ ఇచ్చారు. అందులో మాకు పాల్గొనే అవకాశం కల్పించిన క్రీడా శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయకి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు.

క్రీడలు మనిషి జీవితంలో ఒక భాగం. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంను కల్పించేవి క్రీడలు. తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ జిల్లా మంచి పేరు రావాలన్నా క్రీడా సదు పాయాలు చాలా ముఖ్యం. 25 కోట్ల రూపాయల నిధులతో స్టేడియంలో సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చినందుకు ఇద్దరు కేంద్ర మంత్రులకు నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు. గతంలో కూడ స్మార్ట్ సిటీలో ఇండోర్ స్టేడియం ఆధునీకరణ, బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం, హాకీ గ్రౌండ్, స్టేడియం చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇతర సౌకర్యాలు అన్ని కూడ బండి సంజయ్ గారి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. దానికి అదనంగా కూడ ఈ సదుపాయాలు అన్ని ఏర్పాటు చేస్తున్న చక్కటి శుభవార్త అన్నారు. మీడియా సమావేశంలో పాల్గొన్న బిజెపి పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

### వాడ వాడలా ఉత్సాహంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర
### బీజేపి మత రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు
### హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్



జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్): దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలకు పాల్పడుతూ,రాజ్యాంగాన్ని ఉల్లంగిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని పోతిరెడ్డిపేట గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను గ్రామంలోని వాడ వాడకు నిర్వహించారు.రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ భారత్ జోడో పాదయాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా దేశమంతటా పాదయాత్ర చేపట్టారనీ,తద్వారా బీజేపి రాజ్యాంగ విరుద్ధ పనులకు అడ్డుకట్ట వేయగలిగామని అన్నారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను విమర్శిస్తూ అవమాణపరిచారని,మతాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు.తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.స్వాతంత్రం కొట్లడిన గాంధీజీనీ,రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలను కాపాడతమని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు,యూత్ నాయకులు,మహిళా నాయకురాల్లు,కాంగ్రెస్ అనుభంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభం




### సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 2(నినాదం న్యూస్): జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ కోతిరాంపూర్ లోని గాంధీ విగ్రహం నుండి ఘనంగా ప్రారంభించి 9,10,31,32,50 డివిజన్ల మీదుగా కొనసాగించి కమాన్ కూడలి వద్ద ముగించారు. ఈ సం దర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడై వంద సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా జై బాపు అని పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమాన పరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకర మని అందుకే జై భీమ్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని రాజ్యాం గాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా జై సంవిధాన్ అభియాన్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి,ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, ఎస్సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్య,గంగుల దిలీప్, కోడూరి రవీం దర్ గౌడ్,మాజీ కార్పొరేటర్స్ భోమన్న, ఉమా పతి, నీతికుంట యాదన్న, సరిల్లా ప్రసాద్, బుచ్చి రెడ్డి,గంట కళ్యాణి శ్రీని వాస్, చెర్ల పద్మ, నాయకులు గుడిపాటి రమణ రెడ్డి, పెంచాల కిషన్ రావు, మహాదేవుని భార్గవి, వంగల సాగర్, నవాబ్ భాయ్, దన్న సింగ్, వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారా యణ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్, ముక్క భాస్కర్, నెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు పిల్లలను పాఠశాలకు పంపించాలి: కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్ 2(నినాదం న్యూస్): పలస కార్మికుల పిల్లలు తల్లిదండ్రులతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉన్నందున వారికి ఇంగ్లీషులో బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతిలో చదువుతున్న సుమారు వంద మంది వలస కార్మికుల పిల్లలకు కలెక్టర్ పమేలా సత్పతి స్కూల్ బ్యాగులు, డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల్లో 500 మందికి పైగా కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని తెలిపారు. ఈ విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, డ్రాయింగ్ బుక్స్, క్రయాన్స్, స్టేషనరీ అందించామని తెలిపారు. వారు పనిచేస్తున్న ఇండస్ట్రీల యజమానుల సహకారంతో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందజేస్తామని అన్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని అన్నారు. పిల్లలకు గణితంతో పాటు ఇంగ్లీష్ నేర్పించాలని ఆదేశించారు. కార్మికులు వారి పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలలకు పంపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలో మొగ్ధంపూర్, బొమ్మకల్, చెర్లబూత్కూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వలస కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు. కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి ఎంఈఓ రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా నరేడ్ల వినోద్ రెడ్డి



జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన నరేడ్ల వినోద్ రెడ్డిని నియమిస్తూ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వినోద్ రెడ్డి విశేషంగా కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటు పడుతుండడంతో ఆయనను ఈ పదవిలో నియమించినట్లు వారు పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ జెండా ఎగరాలని వారు సూచించారు. అనంతరం వినోద్ రెడ్డి మాట్లాడుతూ నాపైన ఉన్న నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన పైన పెట్టిన ఈ బాధ్యతను మరింత ఉత్సహంతో పార్టీకోసం పనిచేస్తానని సేవాదళ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నరేడ్ల వినోద్ రెడ్డి పేర్కొన్నారు. నాపై నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్, జిల్లా అధ్యక్షుడు మధుబాబు, సహకరించిన డీసీసీ అధ్యక్షులు కవ్వం పల్లి సత్యనారాయణకి,హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుకి, పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డికి ఇతర జిల్లా, నియోజకవర్గ నాయకులందరికీప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.

## కళకు వన్నె తెచ్చిన అల్ఫోర్స్ స్కూల్ గర్ల్స్ వార్షికోత్సవ వేడుకలు




కరీంనగర్, ఏప్రిల్ 2(నినాదం న్యూస్): విద్యార్థులకు కళల పట్ల ఆసక్తి కలిగించాలని వాటిలో పాల్గొనటానికి ప్రోత్సాహం అందించి సమాజం పట్ల పట్టు సాధించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో ప్రథమోత్సవ్ పేరుతో నిర్వహించి నటువంటి అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని ఆచరించి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకగా కార్యక్రమాన్ని విద్యార్థుల కేరింతల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సాధన చేస్తూ విశ్లేషిస్తూ వివిధ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అత్యుత్తమంగా స్థిరపడాలని సూచించారు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విశేషంగా కృషిచేసి వారికి మంచి పేరు తీసుకురావాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో గత 35 సంవత్సరాలుగా విద్యారంగా అభివృద్ధికై ఎనిలేని కృషి చేస్తున్నదని విద్యార్థులకు అన్ని రకాలుగా వసతులను కల్పించి విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది..

### రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి ఫోటో పెట్టాలి
### సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బిజెపి నేతలు



జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాలలో కరోనా సమయం నుండి ప్రతి ఒక్కరికి ఫ్రీగా రేషన్ బియ్యం సప్లై చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిణీ చేసే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోల బియ్యం నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నారని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.కేవలం ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ రేషన్ దుకాణంలో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని ఆయన అన్నారు. పేదలకు ఇస్తున్న 6 కిలోల సన్న బియ్యం లో కేంద్రం వాటా 5 కిలోలు ఉండగా రాష్ట్రం వాటా కేవలం ఒక కిలో మాత్రమే అని సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది అని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కంకణాల రమాదేవి, బచ్చు శివన్న, ఠాగూర్ రాజేష్ ,కైలాస కోటి గణేష్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, కేశ స్వరూప ,పొన్నగంటి రవికుమార్, ఉడుగుల మహేందర్, యమసాని సమ్మయ్య, చిరియాల విజయ్ ,కనబోయిన బద్రి, కురుమిళ్ళ అశోక్, పోడేటి అనిల్, సదానందం, బొజ్జ శరత్ పాల్గొన్నారు.



# చెడు కొలెస్ట్రాల్ సంకేతాలివి..

**ముఖంపై ఈ లక్షణాలుంటే వెంటనే అలర్టవ్వండి..**

**శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. తలనొప్పి, అలసట, ఛాతీ నొప్పి వంటివి. అయితే, చర్మంపై అధిక కొలెస్ట్రాల్ సంకేతాలు కనిపించినప్పుడు, అది ఆరోగ్య ప్రమాదాల గురించి ముందస్తు హెచ్చరికగా గుర్తించాలి.ఈ లక్షణాలను సకాలంలో గుర్తిస్తే, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన వ్యాధులను నివారించవచ్చు. బిజీ జీవనశైలి అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. చాలా మంది దీనిని గుండె సమస్యగానే భావిస్తారు, కానీ దాని ప్రభావం చర్మంపై కూడా స్పష్టంగా కనిపిస్తుందని తెలుసా? మీ చర్మంపై ఈ మార్పులు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకండి. ఇవి మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ప్రమాదకర స్థాయిని దాటాయని సూచించే 5 సంకేతాలు కావచ్చు.**

1. కళ్ళ దగ్గర మచ్చలు

కళ్ళ చుట్టూ లేదా కనురెప్పలపై చిన్న పసుపు రంగు మచ్చలు కనిపిస్తే, అది అధిక కొలెస్ట్రాల్ ఉనికిని సూచిస్తుంది. ఈ మచ్చలను జాంథెలాస్మా అంటారు. ఇవి బాధాకరం కాకపోయినా, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగాయని తెలియ జేస్తాయి. కాలక్రమేణా ఈ మచ్చలు పరిమాణంలో పెరగవచ్చు, కాబట్టి వీటిని గమనించిన వెంటనే వైద్య సలహా తీసుకోవడం మంచిది.

2. చేతులు, కాళ్ళపై వాక్సీ గడ్డలు

మీ చర్మంపై చిన్న పసుపు లేదా వాక్సీ దద్దుర్లు లేదా గడ్డలు కనిపిస్తే, అది శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోవడాన్ని సూచిస్తుంది. దీనినీ జాంతోమా అంటారు. ఈ గడ్డలు సాధారణంగా మోచేతులు, మోకాళ్ళు, చేతులు, కళ్ళు పాదాలపై కనిపిస్తాయి. ఇవీ అధిక కొలెస్ట్రాల్ ఉన్న వ్యక్తుల్లో తరచుగా ఏర్పడతాయి. గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని సూచిస్తాయి.

3. దురద వాపు చర్మం

ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా మీ చర్మం ఎర్రగా మారి, దురదగా లేదా వాపుగా అనిపిస్తే, అది చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) అధికంగా ఉండటం వల్ల కావచ్చు. అధిక కొలెస్ట్రాల్ రక్త ప్రవాహానికి అడ్డంకులు సృష్టిస్తుంది, దీని వల్ల చర్మ కణాలకు తగినంత ఆక్సిజన్ అందక, దురద దద్దుర్లు వస్తాయి. ఈ లక్షణం చర్మ సమస్య కంటే లోతైన ఆరోగ్య సమస్యను సూచిస్తుంది.

4. గాయాలు నెమ్మదిగా మానడం

మీ పాదాలు ఎల్లప్పుడూ చల్లగా అనిపిస్తున్నాయా లేదా చిన్న గాయాలు కూడా మానడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నాయా? అధిక కొలెస్ట్రాల్ రక్త సిరల్లో ప్లాక్ ఏర్పడటానికి కారణమవుతుంది, ఇది రక్త ప్రసరణను తగ్గిస్తుంది. దీని వల్ల చేతులు, కాళ్ళు చల్లగా అనిపించడంతో పాటు గాయాలు నయం కావడం ఆలస్యమవుతుంది. చర్మం లేదా గోళ్ల రంగు మార్పు కూడా ఈ సమస్య యొక్క సంకేతంగా ఉంటుంది.

5. గోళ్ల రంగులో మార్పు

మీ గోళ్లు లేత పసుపు లేదా నీలం రంగులోకి మారుతున్నాయా? ఇది అధిక కొలెస్ట్రాల్ వల్ల రక్త ప్రసరణ సరిగా జరగకపోవడాన్ని సూచిస్తుంది. రక్తం సరిగా ప్రవహించకపోతే, గోళ్లు చర్మానికి తగిన పోషణ అందదు, దీని వల్ల అవి బలహీనంగా రంగు మారినట్లుగా కనిపిస్తాయి. ఈ లక్షణం గమనించినప్పుడు వెంటనే శ్రద్ధ వహించాలి. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం చేయడం, ఒత్తిడిని తగ్గించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు.

## బరువు తగ్గాలంటే !

**వాకింగ్, మెట్లు ఎక్కడం ఈ రెండింటిలో మెట్లు ఎక్కడం వలన ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయని చెబుతున్నారు.. కాబట్టి ఫ్యాట్ కూడా ఎక్కువగా కరిగిపోతుంది. ఫ్యాట్ తగ్గించుకోవాలనుకునే వారికి వాకింగ్ ఎంతో మంచి ఎక్సర్‌సైజ్.వాకింగ్ ను రెగ్యులర్ గా చేయడం అలవాటు చేసుకోవాలి. అయితే మెట్లు ఎక్కడానికి ఎక్కువ ఎనర్జీ అవసరం అవుతుంది. ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి.**



మెట్లు ఎక్కడం చాలా ఎఫెక్ట్ ఎక్సర్‌సైజ్: వాకింగ్‌తో పోల్చుకుంటే మెట్లు ఎక్కడం అనేది చాలా ఎఫెక్టివ్ ఎక్సర్‌సైజ్. దీని వలన ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. కండరాలు ధృడంగా మారతాయి. మెట్లు ఎక్కడం వల్ల 8.6 నుంచి 9.6 రెట్లు ఎక్కువ శక్తి ఖర్చవుతుంది. ఇది కేలరీలను బర్న్ చేయడంలో, బరువును నియంత్రించడంలో సాయపడుతుంది. ప్రతి రోజూ మెట్లు ఎక్కడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

వాకింగ్, మెట్లు ఎక్కడం....రెండూ ముఖ్యమే: బరువు తగ్గాలనుకునే వారు రెగ్యులర్‌గా వాకింగ్ చేయడం, మెట్లు ఎక్కడం రెండు చేయాలి. రెగ్యులర్‌గా ఈ వ్యాయామాలు చేయడం వలన ఫ్యాట్ కరిగిపోతుంది. జీవక్రియ మెరుగవుతుంది. ప్రత్యేకమైన వ్యాయామ పద్ధతులు అవసరం లేకుండా మెట్లు ఎక్కడం ద్వారా కూడా కొవ్వును సులభంగా తగ్గించుకోవచ్చు.

కండరాలు బలంగా ఉంటాయి: మెట్లు ఎక్కడం వల్ల క్వాడ్రిసెప్స్, హామ్ స్ట్రింగ్స్, కాఫ్స్, గ్లూట్స్ వంటి ముఖ్యమైన కండరాలు బలంగా ఉంటాయి. చాలా మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. మెట్లు ఎక్కడం రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది.

మెట్లు ఎక్కడమే కాస్త మేలు: ప్రతిరోజూ మెట్లు ఎక్కడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కరోనరీ హార్ట్ డిసీజ్, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెట్లు ఎక్కడం వల్ల శారీరక ఆరోగ్యమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపడుతుంది. ఇది ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. దీంతో ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. వాకింగ్, మెట్లు ఎక్కడం రెండూ... ప్రయోజనకరమే అయినప్పటికీ మెట్లు ఎక్కడం వలన తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది.


# హార్ట్ హెల్త్‌ని రక్షించే అమృతఫలాలు..



**ఈ 7 రకాల డ్రై ఫ్రూట్స్‌తో మీ గుండె పదిలం..!**



**డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కొన్ని రకాల డ్రై ఫ్రూట్స్ ని మీ రోజు వారి డైట్ లో చేర్చుకుంటే చాలు.ఎన్నో రకాల గుండె జబ్బుల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు.ఇప్పుడు ఆ డ్రై ఫ్రూట్స్ ఏంటో తెలుసుకుందాం.**



వాల్ నట్: వాల్ నట్ లు రుచిగా ఉండటమే కాక మన శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా అందిస్తాయి.ముఖ్యంగా ఇందులో ఉండే ఒమేగా 3 ఫాటీ యాసిడ్స్ , మినరల్స్,విటమిన్లతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

బాదం పప్పు: బాదాం పప్పు రోజూ తింటే మన రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గే అవకాశం ఉంది.అంతే కాక ఇందులో ఉండే పోషకాలు మన రక్తంలో షుగర్ లెవెల్స్ ని తగ్గించడంలో సహాయపడతాయి.

ఎండు ద్రాక్ష: ఇవి సైజ్ లో చిన్నగా ఉన్నా వీటి వల్ల ఆరోగ్యానికి పెద్ద మేలు జరుగుతుంది.వీటిలో ఉండే ఫైబర్లు,పొటాషియం వంటి పోషకాలు గుండె ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

ఆప్రికాట్: ఆప్రికాట్స్ లో ఉండే ఫైబర్లు,యాంటీ ఆక్సిడెంట్లు తో పాటు విటమిన్ ఎ మన గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఎండు ఖర్జుర: డేట్స్ కూడా మన గుండె ఆరోగ్యానికి చాలా మంచిది.ఇందులో ఉండే పొటాషియం బ్లడ్ ప్రెజర్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.తద్వారా గుండె పని తీరు కూడా మెరుగుపడుతుంది.

పిస్తా పప్పు: పిస్తా పప్పులు మన షుగర్ లెవెల్స్ ని కంట్రోల్ లో ఉంచుతాయి.అంతే కాక మన శరీరంలో ఉండే చెడు కొలాస్ట్రాల్ ని కంట్రోల్‌లో ఉంచి గుండెని ఆరోగ్యంగా ఉంచుతుంది.

జీడి పప్పు: జీడిపప్పులో ఉండే మెగ్నీషియం వంటి పోషకాలు రక్తపోటును నియంత్రించడంలో సహాయ పడుతుంది.గుండె జబ్బులను కూడా రాకుండా కాపాడుతుంది.

# సొరకాయ రెగ్యూలర్‌గా తింటే..

**చర్మానికి ఎన్ని బెనిఫిట్స్ ఉన్నాయంటే..**




సొరకాయలో 90 శాతం నీరు ఉంటుంది. దీంతో ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉండొచ్చు. వేసవి కాలంలో సొరకాయ రసం తాగితే డీహైడ్రేషన్ సమస్య రాదు. అలాగే, శరీరంలోని మలినాలు అన్నీ బయిటకు పోతాయి.బాడీ డీటాక్సిఫికేషన్ కోసం సొరకాయ జ్యూస్ తాగడం ఉత్తమం అంటున్నారు నిపుణులు.సొరకాయ జ్యూస్‌తో మెటబాలిజం పై ప్రభావం పడుతుంది. దీంతో జీవక్రియ పెరగడం వల్ల కేలరీలని సులువుగా కరిగించుకోవచ్చు. షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. తక్కువ ఆకలి వేస్తుంది. బరువు అదుపులో ఉంటుంది. సొరకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. గుండె సమస్యలు రావు.

సొరకాయలో పీచు పదార్థం చాలా ఎక్కువగా ఉంటుంది. మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. దీంతో తిన్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది.

**బ్లోటింగ్, మలబద్ధకం వంటి సమస్యలు ఉండవు.**

రెగ్యూలర్‌గా సొరకాయ తినటం వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీని వలన చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై నల్లటి మచ్చలను తగ్గించడంలో, చర్మం ప్రకాశవంతంగా ఉంచడంలో సొరకాయ ఎంతో దోహదం చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు సొరకాయలో



అధికంగా ఉంటాయి. దీని వలన చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. సొరకాయలో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. దీని వలన చర్మంపై మొటిమలు తగ్గుతాయి. శరీరంలో వ్యర్థాలను తొలగించడంలో సొరకాయ ఎంతో దోహదం చేస్తుంది. దీని వలన చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. సొరకాయను రెగ్యులర్‌గా తీసుకోవడం వలన చర్మం హైడ్రేటెడ్‌గా, పొడిబారిపోకుండా ఉంటుంది.

నినాదం మార్కెట్

## ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌గా పూనమ్ గుప్తా.. ఆమె ఎవరో తెలుసా?

**ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (NCAER) డైరెక్టర్ జనరల్ పూనమ్ గుప్తాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) డిప్యూటీ గవర్నర్‌గా మూడేళ్ల పాటు నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.**



జనవరిలో మైఖేల్ దేబబ్రత పాత్ర రాజీనామా చేసిన తర్వాత ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ పదవి ఖాళీగా ఉంది. ఆర్‌బిఐలో డిప్యూటీ గవర్నర్‌గా గుప్తా నియామకాన్ని ఆయన బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు కేబినెట్ నియామకాల కమిటీ (ఎసిసి) ఆమోదించిందని వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం, గుప్తా NCAER డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆమె ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు మరియు 16వ ఆర్థిక సంఘం సలహా మండలి కన్వీనర్ కూడా.

దాదాపు రెండు దశాబ్దాల పాటు వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకులో సీనియర్ పదవులలో పనిచేసిన తర్వాత ఆమె 2021లో NCAERలో చేరారు. గుప్తా ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ (USA)లో బోధించారు. ఢిల్లీలోని ISI (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్)లో విజిటింగ్ ఫ్యాకల్టీగా కూడా పనిచేశారు.

అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ:

ఆమె నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ లో (RBI)చైర్ ప్రొఫెసర్‌గా, ICRIERలో ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. గుప్తా అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ, పిహెచ్‌డీ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. 1998లో అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రంపై పిహెచ్‌డి చేసినందుకు ఆమె ఎగ్జిమ్ బ్యాంక్ బహుమతిని పొందారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) షెడ్యూల్ ప్రకారం.. ఆర్‌బిఐ మొదటి ఎంపిసి సమావేశం ఏప్రిల్ 7– 9 మధ్య జరగనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ద్రవ్య విధాన సమావేశం పూర్తి షెడ్యూల్‌ను ఏర్పాటు చేసింది. ఆర్‌బిఐ షెడ్యూల్ ప్రకారం.. ఆర్‌బిఐ మొదటి ఎంపిసి సమావేశం ఏప్రిల్ 7–9 మధ్య జరిగే అవకాశం ఉంది.

## ఏఐ స్వీకరణలో గ్లోబల్ లీడర్‌గా భారత్

**డెలాయిట్ నివేదిక**

ఏఐ టెక్నాలజీని అడాప్ట్ చేసుకోవడంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని డెలాయిట్ నివేదిక తెలిపింది. 80 శాతానికి పైగా వ్యాపారాలు స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ ఏజెంట్ల అభివృద్ధిని వినియోగించేందుకు అవకాశాలను అన్వేషిస్తున్నాయి. మానవ ప్రమేయం లేకుండా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు, టాస్క్‌లు, ప్రాసెస్‌లను ఆటోమేట్ చేసేందుకు చాలా పరిశ్రమలు ఏఐ వాడకాన్ని పెంచుతున్నాయి. ఈ టెక్నాలజీపై పెరుగుతున్న ఆసక్తి దేశీయంగా ఏఐ ఆవిష్కరణ, సామర్థ్యం కోసం కంపెనీలు అనుసరిస్తున్న ధోరణిలో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయని డెలాయిట్ నివేదిక వెల్లడించింది. దేశీయ డెవలపర్లు ఏఐ మోడల్స్, చిప్స్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక ఏఐ ద్వారా తక్కువ ఖర్చుతో టెక్నాలజీ అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని కంపెనీలు కూడా ఆశిస్తున్నాయి. ముఖ్యంగా జనరేటివ్ ఏఐ, ఏజెంట్ ఏఐ వినియోగంపై కంపెనీలు ఎక్కువ దూకుడును ప్రదర్శిస్తున్నాయని స్టేట్ ఆఫ్ జెన్ఏఐ నివేదిక విడుదల సందర్భంగా డెలాయిట్ పేర్కొంది. 14 దేశాల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా నివేదికను రూపొందించినట్టు డెలాయిట్ తెలిపింది. ఇందులో ఏజెంట్ ఏఐ అనేది ఏఐ సిస్టమ్స్ ద్వారా స్వయంగా పరిష్కారాలను అందిస్తుంది. 70 శాతం సంస్థలు ఆటోమేషన్ కోసం జెన్ఏఐని ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నాయి. సగానికి పైగా కంపెనీలు 10 కంటే ఎక్కువ జెన్ఏఐ ప్రయోగాలను నిర్వహిస్తు న్నాయి. అయితే, పూర్తిస్థాయిలో ఏఐని ఉపయోగించడంలో సవాళ్లు ఉన్నాయని 36 శాతం కంపెనీలు, డేటా క్వాలిటీపై ఆందోళనలు ఉన్నాయని 30 శాతం కంపెనీలు చెబుతున్నాయి. ఏఐని మరింత వేగంగా వినియోగించడంపై భారతీయ సంస్థలు సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, మరో రెండేళ్లలో వీటిని అధిగమించడానికి సిద్ధంగా ఉన్నాయి. దీనికోసం పెట్టుబడులు, అవసరమైన ప్రణాళిక, వేగంగా పెరుగుతున్న ఈ టెక్నాలజీ ద్వారా తమ రంగంలో పోటీ ఇచ్చేందుకు కీలకమని కంపెనీలు భావిస్తున్నాయి.

## రూ.లక్ష ధర.. 200కి.మీ. రేంజ్.. వచ్చేస్తోంది టాటా ఈ-స్కూటర్..!

**భారతదేశం ఆటోమొబైల్ ఇండస్ట్రీకి హబ్ గా ఎదిగింది. ప్రపంచంలోనే పెద్ద మార్కెట్లలో ఒకటిగా మన దేశం నిలబడుతోంది. అందుకే అన్ని పెద్ద ఆటోమొబైల్ కంపెనీలు మన దేశంలో తమదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్నాయి.**

ప్రస్తుతం అంతా ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది కదా.. ఇదే ట్రెండ్ ను కొనసాగిస్తూ మన దేశంలో రకరకాల కంపెనీలు, రకరకాల మోడళ్లను ఎలక్ట్రిక్ వేరియంట్ గా లాంచ్ చేస్తున్నాయి. విపరీతమైన పోటీ కంపెనీల మధ్య ఉంది. ఈ వార్ జోన్ లోకి భారతీయ అతి పెద్ద మోటార్ కంపెనీ టాటా వస్తోంది. టాటా కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ ఫీల్డ్ లోకి ఎంటర్ అవుతోంది. తన ముద్రను ద్విచక్ర వాహనాల శ్రేణిలో వేసేందుకు సమాయత్తమవుతోంది. ఇది ఏకంగా సింగిల్ చార్జ్ పై 200కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని చెబుతున్నారు. టాటా మోటార్స్ నుంచి వస్తున్న మొట్టమొదటి ఎలక్ట్రిక్ టూ వీలర్



గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**అత్యాధునిక ఫీచర్లు..**

ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్లో టాటా మోటార్స్ ఇండియా తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైంది. అయితే కంపెనీ మాత్రం ఈ స్కూటర్ కు సంబంధించిన ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. అయితే ఆన్ లైన్ లో కొన్ని కీలక అంశాలు లీక్ అయ్యాయి. వాటి ప్రకారం.. ఈ స్కూటర్లో అత్యాధునిక ఫీచర్లు ఉంటాయి. రైడర్ వేగం, దూరం మరియు ప్రయాణ వివరాలను చూపించే పూర్తి డిజిటల్ డాష్‌బోర్డ్ ఉంది. రాత్రిపూట మంచి వ్యూయింగ్ కోసం ప్రకాశవంతమైన ఎల్ఈడీ లైట్లు ఉన్నాయి. డిజైన్‌లో ట్యూబ్‌లెస్ టైర్లతో కూడిన స్టైలిష్ అల్లాయ్ వీల్స్, ఫ్రంట్ డిస్క్ బ్రేక్‌లు, అదనపు భద్రత కోసం వెనుక డ్రమ్ బ్రేక్‌లు ఉన్నాయి.

లాంగ్ రేంజ్ బ్యాటరీ..

ఈ స్కూటర్ నిజంగా ప్రత్యేకమైనది ఎందుకంటే దీనిలో శక్తివంతమైన లిథియం-అయాన్ 3.5కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉంటుంది. ఇది ఒక్కసారి ఛార్జ్ చేస్తే 200 కిలోమీటర్ల వరకు వెళుతుంది. మీరు ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ పెంచుకోవాల్సిన అవసరం ఉంటే, మీరు కొన్ని ఎలక్ట్రిక్ స్కూటర్ల వలె ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. మీరు నగరంలో ఉన్నా లేదా హైవేపై డ్రైవింగ్ చేస్తున్నా, ఎలక్ట్రిక్ మోటారు మీకు వేగవంతమైన యాక్సెలరేషన్, సులభమైన రైడింగ్‌ను అందిస్తుంది.

అనువైన ధరలో..

టాటా ఇంకా అధికారికంగా ఈ స్కూటర్‌ను విడుదల చేయలేదు. కానీ కొన్ని ఆన్ లైన్ రిపోర్టుల ప్రకారం దీనిని 2025 ఆగస్టులో విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీని ధర రూ. లక్ష నుంచి 1.2లక్షల వరకూ ఉండవచ్చని చెబుతున్నారు. ఇది ప్రధానంగా ఓలా ఎస్1 ప్రో, బజాజ్ చేతక్ వంటి వాటికి మార్కెట్లో గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. విద్యార్థులకు, ఆఫీసులకు వెళ్లేవారికి లేదా పెట్రోల్ కోసం అధిక డబ్బు ఖర్చు వెచ్చించడం ఇష్టం లేని వారికి ఇది బెస్ట్ ఎంపికగా ఉంటుంది.

## మందకృష్ణ మాదిగని సత్కరించిన సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కమిటీ



**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 02, నినాదం న్యూస్:** రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించటం పట్ల ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ని హైదరాబాదులో సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 365 బై 22 కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సోప్పదండి దుర్గ ప్రసాద్ నేతృత్వంలో మందకృష్ణ మాదిగ ని సత్కరించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ సింగరేణిలో ఎస్సీ వర్గీకరణ ఫలాలను రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అభీష్టం మేరకు అమలయ్యే విధంగా అసోసియేషన్ పరంగా పర్యవేక్షించాలని అసోసియేషన్ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు . ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గ ప్రసాద్, గౌరవ సలహాదారులు కురి రాజేశ్వరరావు , అధ్యక్షులు సింగరేణి అధికారులు బొంకూరి మోహన్ , శ్రావణ్ కుమార్ కేంద్ర కమిటీ నాయకులు అడకారపు చంద్రమౌళి, కొత్తగూడెం నాయకులు. ఎం ఎం కృష్ణలతోపాటు వివిధ ఏరియా నుండి వచ్చిన ముఖ్య నాయకులతో మందకృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో ఎస్సీ వర్గీకరణ ఫలాలను క్రింది స్థాయి ఉద్యోగుల నుండి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు అందే విధంగా చూడాలన్నారు.

## గ్రూప్ 1 ర్యాంకర్‌ను అభినందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 02(నినాదం న్యూస్):** గ్రూప్ -1 ర్యాంక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో తనను కలిసిన గ్రూప్ 1 అభ్యర్థి జక్కుల అరుణ కుమార్ ను అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పోటీ పరీక్షల్లో మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు,మల్టి జోనల్ 1 స్థాయిలో 64 వ ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత విద్యార్థిని,అతని తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,తల్లిదండ్రులు మల్లేశ్వరి, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

### -బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి



**పెద్దపల్లి, ఏప్రిల్ -02(నినాదం న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి ఘన నివాళులు అర్పించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి జ్యోతి పాల్గొని ప్రజ్వలన చేసి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సహాయ బీసి అభివృద్ధి అధికారి,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ,గౌడ సంఘ ప్రతినిధులు బాలసాని వెంకటేశం గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆ పాపం ఊరికే పోదు

### -పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### -పేదోడిపై అంత అలుసేందుకో...?

### -బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఫైర్



**పెద్దపల్లి,ఏప్రిల్ 02 (నినాదం న్యూస్):** ఉగాది పండగరోజున పేద కుటుంబానికి చెందిన దేవర కొండ సత్యనారాయణ ఇంటిని పోలీసుల పహారాలో కూల్చివేయడాన్ని, బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, సెలవుదినం నాడు కూల్చివేతలు చేయరాదని స్పష్టమైన నియమం ఉన్నప్పటికీ ఎలా కూల్చారని ప్రశ్నించారు.కూల్చే సమయంలో సంబంధిత మున్సిపల్ శాఖా అధికారులు ఉన్నారా అని నిలదీశారు.ఎమ్మెల్యే కనుసైగల్లోనే జరిగిందని,అందుకే పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వాలని కూల్చివేత ఆదేశాల్లో ఎక్కడా పేర్కొనబడలేదని, అలాంటి సందర్భంలో 50 మందికి పైగా పోలీసులు కూల్చివేతలో ఎలా పాల్గొన్నారని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.ఇది కుల,మతాలకు సంబందించిన అంశం కాదని,మానవతాకోణంలో సమస్యను పరిష్కరించవలసి ఉండేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇరువర్గాలతో మాట్లాడి,ఒప్పించి ఇంటికూల్చివేతను ఆపవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉంటుందని,కానీ ఎమ్మెల్యే అనుచరులు పాల్గొని పేదోడి గుడును కూల్చివేశారని అగ్రహం వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలు లేకపోయినా కూల్చివేతకు సహకరించిన పోలీసు అధికారులపై నివేధిక తెప్పించుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రామగుండం పోలీసు కమీషనరుకు సూచించారు.ఇంటిని కూల్చివేయడం జిల్లాలో చోటుచేసుకున్న అతి అమానవీయ ఘటనగా ఆయన పేర్కొన్నారు.జరిగిన ఘటనపై బాధ్యత వహిస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు బాధ్యతతో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు.వయసుమళ్ళిన వృద్ధ దంపతులను రోడ్డున పడవేసిన పాపం ఊరికే పోదని ఆగ్రహించారు.స్వార్థ రాజకీయాలకు సామాన్యుడు బలి అయ్యాడని,దీని వెనక ఉన్న రాజకీయశక్తులను ఎవ్వరినీ వదిలిపెట్టబోమని,బాధితులకు అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని భరోసా కల్పించారు.గూడు కూలగొట్టి గోసపెట్టిన పోలీసులపై చర్యలు తీసుకొని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు కమీషనర్ శాఖాపరంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి,నాయకులు పల్లె సదానందం,పర్శ సమ్మయ్య,వెల్లంపల్లి శ్రీనివాసరావు,శిలివేరు ఓదెలు,బెజ్జంకి దిలిప్ కుమార్,శివంగారి సతీష్, శాతరాజు రమేష్,మహేందర్ యాదవ్, కొమిరిశెట్టి రమేష్,ముస్త్యాల సంతోష్, మోర మనోహర్,మొలుగూరి రాజవీరు,అన్వేష్ యదవ్,తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి చెరువు భూముల పై కబ్జా

**మంథని ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని రెడ్డి చెరువును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేయడంతో బుదవారం కాకర్లపల్లి గ్రామ దళితులు మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామ దళితులు ప్రభుత్వ భూములలో కొమ్మ కొట్టుకొని భూములను చదును చేసుకుంటున్నారని గతంలో అప్పటి ప్రభుత్వం దళితులకు భూ సీలింగ్ యాక్ట్ ప్రకారం భూములను ఇచ్చిందని కానీ ఇప్పటివరకు భూములు చూపించి పట్టాలు ఇవ్వలేదని కొన్ని సంవత్సరాలుగా ఇట్టి భూములను పంచి పట్టాలు ఇవ్వాలని దళితులు అనేకమార్లు పాలకులకు అధికారులకు విన్నవించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ భూములపై కన్నేసిన కొంత మంది భూమిని కబ్జా చేశారని అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ భూమి విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకోని మాకు న్యాయం చేయాలని అన్నారు.

# ఎమ్మెల్యే బంధువర్గం కోసమే బ్రిడ్జి నిర్మాణం

- •సీఎల్ రాజం...ఎమ్మెల్యే కుమ్మక్కై ప్రజాధనం వృధా చేస్తుండ్రు
- •రియల్ ఎస్టేట్ ధర పెంచేందుకు ఎమ్మెల్యే కుట్రలు ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మిస్తే అనేక ప్రయోజనాలు
- •40ఏండ్లు ఒకే కుటుంబానికి ఓట్లేసి ఆగమైపోతున్నం
- •మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** మంథని ఎమ్మెల్యే తన బందువర్గ ప్రయోజనాల కోసమే గోదావరినదిపై రూ.300కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం సాయంత్రం మంథని గోదావరినది తీరంలో బ్రిడ్జి నిర్మాణం జరిగే ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా శివ్వారం నుంచి మంథని గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారని తెలిపారు. అయితే గోదావరినదిపై నిర్మించే బ్రిడ్జితో ప్రజలు ఎలాంటి ఉపయోగం లేదని, కేవలం ఎమ్మెల్యే బంధువర్గం ప్రయోజనాల కోసమేనన్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో ఎమ్మెల్యే బంధువైన సీఎల్ రాజంకు 50ఎకరాల భూములు ఉన్నాయని, రియల్ ఎస్టేట్‌లో వాటి ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారన్నారు. మంథని గోదావరినది నుంచి కూచిరాజ్‌పల్లి వద్దనే రోడ్డు కలుస్తుందని, ఎక్కడా హైవేకు కనెక్ట్ లేదన్నారు. బ్రిడ్జి నిర్మిస్తే శివ్వారం వెళ్లిన ప్రజలకు అక్కడినుంచి చెన్నూర్ వెళ్లాలంటే సుమారు 20కిలో మీటర్ల మేర వెళ్లాల్సి ఉంటుందన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిరిపురం వద్ద గోదావరనదిపై పెద్ద వంతెన నిర్మించారని, ప్రస్తుతం ఆ వంతెనపై నుంచి రాకపోకలు సాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో మంథని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు జరుగదన్నారు. కేవలం బంధు మిత్రులు తప్ప ఎలాంటి వ్యాపారలావాదేవీలు అటువైపు లేవన్నారు. వేలాలలో ఉన్న ఎమ్మెల్యే బంధువులతో పాటు సీఎల్ రాజం రియల్ ఎస్టేట్ భూముల ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి అన్నారు. అయితే తాము ఈ ప్రాంత ప్రజల అవసరాలను గురించి ఆనాడే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, అనేక ఏండ్ల క్రితం అడవిసోమన్‌పల్లి వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని నిర్మించిన బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థలో ఉందన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి ఉందని, ఆ బ్రిడ్జికి ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అవకాశాలు కల్పిస్తే కనీసం ప్రజల అవసరాలను గుర్తించడం లేదన్నారు. మంథనిలో పుట్టిన వాళ్లు నాయకులు అయితేనే గొప్పగా ఆలోచన చేస్తారని, అలాంటి వాళ్లకు అవకాశం ఇస్తే ఇప్పటికే మంథని ఆకాశం అంత అభివృద్ది చెంది ఉండేదన్నారు. సీఎల్ రాజం, మంథని ఎమ్మెల్యే కుమ్మక్కై కుట్ర చేసి రూ.300కోట్ల ప్రజాధనం వృధా చేసేందుకు చూస్తున్నారని ఆయన వివరించారు. ప్రతిసారి ఓట్లు వేసి గెలిపించే మంథని ప్రజల గురించి ఆలోచించి ఉంటే బోయిన్‌పేట, గొల్లగూడెం, కూచిరాజ్‌పల్లి వాసులకు మేలు జరిగేలా రింగ్‌రోడ్డు నిర్మించాలన్నారు. అలాగే ఈ ప్రాంత ప్రజలపై ఎమ్మెల్యేకు చిత్త శుద్ది ఉంటే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో ఎలాంటి ప్రయోజనాలు లేవనే విషయాన్ని గ్రహించాలని, కేవలం ఎమ్మెల్యే బంధువుల భూముల ధరల పెంపుకేననే విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి : జి.ఎం.



**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 02, నినాదం న్యూస్ :** సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించామని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను బుధవారం ఓ.సి.పి-1 ఉపరితల గని లో ఏర్పాటు చేసిన అభినందన సభకు లిరామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావులి ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం-3 ఏరియా కు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడంలో భాగంగా ఓ.సి.పి-1 ఉపరితల గనికి నిర్దేశించిన 35 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 35.01 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సమిష్టి కృషితో సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థకు అద్భుతమైన నాయకత్వం అందించడమే కాకుండా, క్షేత్ర స్థాయి పర్యటనలతో ఉద్యోగులందరిలో చైతన్యం కలిగిస్తూ, ప్రోత్సాహాన్ని నింపుతూ చక్కని మార్గదర్శకత్వం అందిస్తున్న సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ కి, ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్న డైరెక్టర్ (ఇ %ఒ% ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్ అండ్ పా) కొప్పుల వెంకటేశ్వర్లు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంస్థలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు, కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ లక్ష్య సాధనలో ఎప్పటికప్పుడూ తగిన సహాయ సహకారాలను అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు.కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి ఎల్.వినాయక్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయభాస్కర్, ఇంచార్జ్ మేనేజర్ కోటయ్య, పిట్ సెక్రటరీలు డి.తిరుపతిరావు, వెంకటస్వామి, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టుకు సాగు నీరు చేరేలా చర్యలు

### -కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి రూరల్, ఏప్రిల్- 02(నినాదం న్యూస్):** చివరి ఆయకట్టు వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష కమాన్ పూర్,పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.పెద్దపల్లి మండలం రంగాపూర్ 43.5 కిమీ వద్ద ఎస్సారెస్పీ డీ 83 కాలువ ను,కమాన్ పూర్ మండలం గుండారం వద్ద ఆర్.ఎస్.బీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని,చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని,రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.చివరి విడత నీటి విడుదల జరుగుతున్నందున ఎక్కడ పోలాలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.కాల్వలో సిల్ట్ తొలగింపు, చిన్న చిన్న మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందిస్తే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట ఎస్.ఈ. సత్య రాజ్ చంద్ర,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కే.శ్రీనివాస్,ఈ.ఈ, మంథని బలరామయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వత్తులతో సంఘీభావ, శాంతి ర్యాలీ






గోదావరిఖని ఏప్రిల్ 02 (నినాదం న్యూస్) పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల న్యాయం చేయాలని కోరుతూ ఇంటర్-డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపిఎఫ్) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సంఫ్నీభావ, శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక లేబర్ కోర్టు నుండి ప్రారంభమై వికె రెడ్డి, రీగల్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు కొనసాగింది. క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, భక్తులు పెద్ద సంఖ్యలో కొవ్వొత్తులు వెలిగించి తమ సంఫ్నీభావాన్ని ప్రకటించారు. అనంతరం దేశవ్యాప్తంగా అన్ని మతాల వారు ఐక్యతగా ఉండాలని, వారి భద్రత, క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొని క్రైస్తవుల ఐక్యతను చాటిచెప్పారు. ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి ప్రాంతంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.ఐపిఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి.రవి పాల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిల్కెట్, ట్రెజరర్ పాస్టర్ కె.సొలోమన్ రాజు, జాయింట్ ట్రెజరర్ పాస్టర్ డి.గాబ్రియేల్, సిఎస్ఐ పాస్టర్ రెవ లక్మణ్ జాకబ్, ఐపిఎఫ్ పాస్టర్లు పాస్టర్ ప్రకాష్, థామస్, ఇతర పాస్టర్లు, జిమ్మి బాబు, దయానంద్ గాంధీ, విలాసాగరపు శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక

### -పెద్దపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా బొంకూరి సుభాష్



**పెద్దపల్లి ఏప్రిల్ 02 (నినాదం):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా బొంకూరి సుభాష్ ను నియమించారు.ఈ సందర్భంగా బొంకూరు సుభాష్ మాట్లాడుతూ, నా మీద విశ్వాసం ఉంచి నాకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లంక సదయ్య లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి పైన అసత్యపు ఆరోపణలు మానుకోవాలి



**మంథని ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** మంత్రి శ్రీధర్ బాబు హయాంలో జరిగిన అభివృద్ధి పైన అసత్య ఆరోపణలు మానుకోవాలని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసినటువంటి వ్యాఖ్యలను మంథని కాంగ్రెస్ నాయకులు ఖండించారు. బుధవారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఆయిలి ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ.... ఈ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్నటువంటి పనులను చూస్తూ ఓర్వలేక విషం కక్కుతూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ మీడియా కు కనబడాలని ఉద్దేశంతో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. మంథని- శివ్వారం గోదావరి నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు చిన్న సన్నకారు రైతులకు కూరగాయలు గాని ప్రతి ఒక్క వస్తువు అమ్ముకుని జీవన ఉపాధి పొందుతున్నారని నాయకులు అన్నారు. శివ్వారం పరిసర ప్రాంత ప్రజలు మంథని కి ఎరువులు, ఇతరత్రా పనుల కోసం వస్తు వెళుతుంటారని బ్రిడ్జి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నాయకులు అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నది ఎవరో మంథని నియోజకవర్గ ప్రజలకు తెలుసునని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని అన్నారు. ఆరెంద, బోయిన్ పేట బ్రిడ్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నీయాజ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 02(నినాదం న్యూస్):** రాజీవ్‌యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకో వా లని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,వర్గాల ప్రజ లు దరఖాస్తు చేసుకోవాలన్నా రు.ఇప్పటికే మీ సేవలో దరఖాస్తు చేసుకుని ఉంటే సంబంధిత డా క్యుమెంట్లను దరఖాస్తు ఫారంతో జత చేసి సుల్తా నాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలి అన్నారు. అలాగే ద రఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదార్ పాస్‌బుక్, సదరం సర్టిఫికెట్, పా స్ పోర్ట్ సైజు ఫొటో సమర్పించాలని కమిషనర్ మహమ్మద్ నియాజ్ సూచించారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వం పొ డిగిం చిందని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయో గించుకోవాలని కోరారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- **దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల పరిధిలోని అజ్జకొల్లు, తిరుమలా యపల్లి గ్రామాల్లో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకో వాలన్నారు. అధిక సంఖ్యలో హమాలీలను నియమించి వెంట వెంట ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియ జరిగేలా పక్కా ప్రణాళికతో పర్యవేక్షణ జరపాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు తాగున్నీరు, నిలువ నీడ సహా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పిపిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక స్వావలంభనకే వడ్డీ లేని రుణాలు

- **మహిళ చేతిలో డబ్బు ఉంటే కుటుంబం బాగుపడుతది**
- **వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**
- **రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తుందని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీఈఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహదపడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్, డిఆర్డిఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న రకం బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకం

- **నిరుపేదలు నాణ్యమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**
- **వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనదిని ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలోని 3వ నెంబర్ చౌక ధర దుకాణంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వంపై రూ.5481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగ లేకపోయినప్పటికీని ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్దమందడి మండలంలోని ఒకటవ నెంబర్ రేషన్ షాపు, వనపర్తి మున్సిపాలిటీలోని 1,9,20వ నెంబర్ జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో, గోపాల్ పేట, పెబ్బేరు మండలాల్లో సైతం సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు శాసన సభ్యుల వెంట పాల్గొన్నారు

## లక్నవరం ముంపు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలి

- **జిల్లా అదనపు కలెక్టర్‌కు రైతుల వినతి పత్రం**





**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు మండలం లక్నవరం ముంపు గ్రామాలైన రాయినిగూడెం. పంచాయత్కలపల్లి. కొత్తూరు దుబ్బగూడం పెగడపల్లి లాలయ గూడెం. జగ్గన్నగూడెం అంకన్న గూడెం సర్వాపూర్ ఖన్నాయిగూడెం. గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలని అదనపు కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన లక్నవరం ముప్పు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇచ్చి గిరిజన ఇతర పేద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లోతట్టు గ్రామాలలో సుమారు 4000 ఎకరాల్లో వరి మొక్కజొన్న సాగు చేశారని, సాగునీరు లేక వరి మొక్కజొన్న పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు. ప్రభుత్వం జోక్యం చేసుకొని లక్నవరం ముంపు రైతాంగానికి సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు 20 రోజులపాటు లక్నవరం ముంపు గ్రామాల రైతులకు ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సాగునీరు అందించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు చవిటి నారాయణ, మంకిడి కృష్ణ, సాంబయ్య, గొంది సాంబయ్య, ఆగబోయిన పోతాయ, పాపయ్య, నాగయ్య, డబ్బాకట్ల సాంబయ్య, చెరుకుల రాజు, దానసరి సాంబ య్య, తవిటి సమ్మయ్య, కవిటి స్వామి, వంక సురేష్, అక్కల పోశాలు, దొమ్మటి రాజేందర్, అక్కల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## అద్భుత చిత్రరాజం.. ఆదిత్య 369



అప్పట్లో ఆదిత్య-369 అద్భుత విజయం సాధించింది. అంతేకాదు మంచి సినిమాగా నిలిచింది.
దర్శకుడు సింగీతం ఖాతాలో హిట్ పడింది. ఆయన ప్రతిభన్ మరోమారు చాటింది. ఈ సినిమా గురించి ఇదేం నేపథ్యంఅని అప్పట్లో చాలామంది సందేహించారు. సినిమా విడుదలై, ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. దాదాపు 34 ఏళ్ల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అధునాతన సాంకేతిక విలువలతో ఈ నెల 4న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నాటి విశేషాలు పంచుకున్నారు. హాలీవుడ్ మూవీ 'బ్యాక్ టు- ది ఫ్యూచర్' స్ఫూర్తితో 'ఆదిత్య 369' తీశానని అనడాన్ని తిప్పికొట్టారు. ది టైమ్ మిషన్' నవలను తాను కాలేజీ రోజుల్లోనే చదివానని, అందులోని ఆసక్తికర అంశాల గురించి స్నేహితులతో చర్చించేవాడిని. డైరెక్టర్‌ని అయిన తర్వాత ఆ కాన్సెప్టుతో సినిమా చేస్తే బాగుంటుందనిపించింది. ఓ సారి విమాన ప్రయాణం చేస్తుండగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో నా ఆలోచన చెప్పా. ఎంతో ఉత్సాహం చూపిన ఆయన 'ఐడియా బాగుంది. తప్పకుండా చేద్దాం' అని అన్నారు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలకు ఆయనే ఈ కథ వినిపించారు. కానీ, వారికి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్టు అర్థం కాలేదు. ఇదేదో ఫాంటసీ సినిమా అనుకున్నారు. కథపై నమ్మకం ఉన్న ఎస్పీబీ పట్టు వదలకుండా.. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌ను సంప్రదించారు. ఆయనకు బాగా నచ్చడంతో సినిమా పట్టాలెక్కింది. హీరో పాత్రకు ముందు నుంచీ బాలకృష్ణనే అనుకున్నాం. స్టోరీ విన్న వెంటనే ఆయన నటించేందుకు అంగీకరించారు. హీరోయిన్‌గా విజయశాంతి బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ అనుకున్నారు. డేట్స్ సర్దుబాటుకాకపోవడంతో ఆమె నటించలేకపోయారు. ఓ దర్శకుడు మోహిని గురించి చెప్పగా.. ఆడిషన్ చేసి కథానాయికగా ఆమెను ఎంపిక చేశాం. బాలీవుడ్ నటుడు టీనూఆనంద్‌ను ప్రొఫెసర్ పాత్రకు తీసుకున్నామని అన్నారు. టైటిల్ విషయంలో కృష్ణప్రసాద్ ఏమైనా అనుకుని ఉండొచ్చుగానీ నేను ముందు నుంచీ 'ఆదిత్య' పేరునే ఫిక్స్ అయ్యా. అలా 'ఆదిత్య 369' అయిందని సింగీతం వివరించారు.

## చిరంజీవితో నాని సినిమా



నేచురల్ స్టార్ నాని ఇప్పుడు హీరోగా కన్నా నిర్మాతగానే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. కారణం ఆయన చేసే ప్రతి సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. రీసెంట్‌గా కోర్ట్ అనే సినిమాతో పెద్ద విజయం సాధించారు. ఈ క్రమంలో నాని అంటే మంచి సినిమాలు చేస్తాడని ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు, కూడా ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతం నాని శైలేష్ కొలను దర్శకత్వంలో సొంత బ్యానర్ లో హిట్3 సినిమా చేస్తున్నాడు. అలానే ది ప్యారడైజ్ అనే చిత్రంలోను నటిస్తున్నాడు. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాని తన ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. త్వరలో దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ ప్రాజెక్ట్ చేయనుండగా, దీనికి నాని సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు బాగా ఉన్నాయి. అందుకు కారణం ఈసారి మళ్లీ రక్తం పారాల్సిందే అంటూ శ్రీకాంత్ చాలా వయెలెంట్ సినిమా చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీని గురించి తాజా ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ.. చిరంజీవి గారు అనగానే డ్యాన్స్, యాక్షన్ అని మనం ఒక అభిప్రాయానికి వచ్చేశాం..కానీ ఆయన అంతుకుమించి.. చిరంజీవి కేవలం అది మాత్రమే కాదు.. ఆయన్ని ప్రతి ఫ్యామిలీలో ఒక మెంబర్‌గా భావిస్తాం.. కానీ ఆ విషయాన్ని మనం మర్చిపోయి వేరే దేనిపైన ఫోకస్ చేస్తున్నాం. ఇప్పుడు శ్రీకాంత్ మ్యాడ్‌నెస్‌ని చిరంజీవి గారి సినిమా అంటే అది చాలా సూపర్ కాంబో.. అసలు నా లైఫ్‌లో చిరంజీవి గారి లాంటి స్థాయి వ్యక్తిని పెట్టి నేను ఓ సినిమా తీస్తానని ఎప్పుడూ ఊహించలేదు.. కానీ అనుకోకుండా ఇది కుదిరింది.. ఇది గొప్ప బాధ్యతగా భావిస్తున్నా.. ఖచ్చితంగా ది బెస్ట్ ఇస్తాం అంటూ నాని కామెంట్స్ చేశారు. ప్రస్తుతం నాని చేసిన కామెంట్స్‌తో మూవీపై అంచనాలు అమాంతం పెరిగాయి. నాని, చిరంజీవికి ఈ ప్రాజెక్ట్ మెమోరబుల్‌గా ఉండడం ఖాయమని అంటున్నారు.. ఈ వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

## ఆలియా భట్‌తో పోల్చకండి ప్లీజ్

### నటి షాలినీ పాండే వెల్లడి



బాలీవుడ్ నటి అలియాభట్‌తో తనని పోల్చి చూడటంపై తనకు ఏమాత్రం నచ్చలేదని నటి షాలినీ పాండే అన్నారు. తనని తనలా గుర్తిస్తే చాలని ఓఇంటర్వ్యూలో చెప్పారు. ప్రేక్షకులు నన్నెంతగానో ప్రేమిస్తున్నారు. వారి ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. కొంతమంది నన్ను నటి అలియాభట్‌తో పోలుస్తూ తమ ప్రేమను తెలియజేస్తున్నారు. మనకు ఇండస్ట్రీలో ఇప్పటికే ఒక అలియా ఉన్నారు. కాబట్టి, ఆమెలా మరొకరు అవసరం లేదు. ఆమెలా ఉండాలని వేరొకరు అనుకోరు. ఎందుకంటే, ఆమె అద్భుతమైన నటి. సినిమాల్లోనే కాదు. నిజ జీవితంలోనూ ఆమె ఎంతో ఉన్నతంగా ఉంటారు. నేను కూడా ఆమె నుంచి ఎంతో స్ఫూర్తి పొందుతుంటానని అన్నారు. నాకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలనేది నా ఉద్దేశం అని షాలినీ పాండే తెలిపారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి'తో ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. షాలినీ పాండే ఇటీవల నటించిన వెబ్‌సిరీస్ 'డబ్బా కార్టెల్'. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.



## రెండో సినిమా ప్రకటించిన నీహారిక

### సంగీత్ శోభన్‌తో తదుపరి చిత్రానికి రెడీ



మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ- కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు- ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్సలో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు. గతంలో ఈ ముగ్గురు కలిసి అద్భుతాలు చేయగా, ఇప్పుడు ఫీచర్ ఫిల్మ్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈ ప్రాజెక్ట్‌కి మానస శర్మ కథను అందించగా మహేష్ ఉప్పుల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741